ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -216 | పేజీలు - 12 వెల - 03/- | ఆదివారం 16 నవంబర్ 2025


# సదస్సు సూపర్ హిట్

## సీఐఐ సదస్సుల్లో ఇదే బెస్ట్.. వచ్చే ఏడాది కూడా విశాఖలోనే: సీఎం

**ఎంవోయూలను 100 శాతం సాకారం చేస్తాం.. మూడేళ్లలోనే సాధిస్తాం**

**మా మంత్రులు, అధికారులు వెంటబడతారు.. దావోస్‌కు హైబ్రిడ్ మోడల్‌గా విశాఖ సదస్సు**

**భారీ పెట్టుబడులతోపాటు చర్చలకూ చోటు.. రికార్డుస్థాయిలో 4,975 మంది హాజరు**

**గత ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసింది.. విద్యుత్తు పీపీఏలను రద్దు చేసింది**

**అలాంటివి పునరావృతం కానివ్వం.. ముగింపు సభలో బాబు**





**విశాఖపట్నం, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
సీఐఐ భాగస్వాముల సదస్సు సూపర్ హిట్ అయిందని, సీఐఐ చరిత్రలో ఇంత బాగా సదస్సు జరగడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో రెండు రోజులు జరిగిన సదస్సులో 613 ఎంవోయూలు చేసుకున్నామని, వాటి ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు. ఎంవోయూలన్నీ నిబద్ధతగల పెట్టుబడిదారులతో చేసుకున్నవేనని, వీటన్నింటినీ మూడేళ్లలో వందశాతం సాకారం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రెండు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా శనివారం సీఎం మీడియాతో మాట్లాడారు. ఎంవోయూలు చేసుకున్న పరిశ్రమలకు వీలైనంత తొందరలోనే అన్ని అనుమతులు లభించేలా చేసి, పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చూస్తామని తెలిపారు. ఒకసారి కమిట్ అయిన తర్వాత తమ మంత్రులు, అధికారులే వెంటబడిమరీ వారిని తీసుకొస్తారని సరదాగా అన్నారు. సదస్సుకు ముందు ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకునేందుకు భారీ కసరత్తు చేసిందని, కేంద్రం కూడా పూర్తిస్థాయిలో సహకరించిందన్నారు. మిగతా 2లో...

# ఏఐ విప్లవానికి నాయకత్వం వహిద్దాం

**ఉద్యోగాల కోతపై భయాలు అవసరం లేదు**

**'క్వాంటమ్'లో భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుంది**

**2029 కల్లా ఇన్నోవేషన్ ఆధారిత రాష్ట్రంగా మారుస్తాం: లోకేశ్**



**విశాఖపట్నం,నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విప్లవం మనల్ని నడిపించకూడదని, మనమే ఏఐ విప్లవానికి నాయకత్వం వహిద్దామని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా రెండోరోజైన శనివారం 'ఏఐ, ఉద్యోగాలు భవిష్యత్తు- అంతరాలను, అవకాశాలను మార్చడం' అనే అంశంపై నిర్వహించిన సెషన్‌లో మంత్రి కీలకోపన్యాసం చేశారు. ఏఐ విప్లవంలో భాగస్వాములయ్యేందుకు మూడు విధాలుగా సన్నద్ధమవుదామని పిలుపునిచ్చారు. రీ-స్కిల్లింగ్, రీ-డిఫైనింగ్, రీ-ఇమేజనింగ్ అని మూడు 'ఆర్' ఫార్ములాను ఆయన ప్రతిపాదించారు. రీ-స్కిల్లింగ్‌లో భాగంగా ఏఐ సాంకేతికతలో ప్రస్తుతం అన్నిరంగాల్లో ఉన్న నిపుణుల నైపుణ్యాలను మెరుగుపరచాలని అన్నారుమిగతా 2లో...

---

### తెలంగాణ హైకోర్టు అధికారిక

# వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

**సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

**హైదరాబాద్ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు.మిగతా 2లో...




# ముఠాల మూలాలు తేల్చండి..

**విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్**

**నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక**

**పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ**

**కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం**

**అమరావతినవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలనుమిగతా 2లో...



### 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు

# ఇమ్మడి రవి అరెస్టు

**14 రోజుల రిమాండ్..**

**చంచల్‌గూడ జైలుకు తరలింపు**




**ఫ్రాన్స్ నుంచి వచ్చిన ఇమ్మడి రవి**

**కూకట్‌పల్లిలోని అతని ఫ్లాట్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**నాంపల్లి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**

# అదిహత్యే..!

**టీటీడీ మాజీ అధికారి సతీష్ మృతి కేసులో కీలక మలుపు.. హత్యగా నిర్ధారణ!**

**సీఐడీ విచారణకు వెళ్తుండగా రైలులో ఘటన**

**తాడిపత్రి సమీపంలో రైలు పట్టాలపై మృతదేహం లభ్యం**

**గుత్తి జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు**

**పరకామణి చోరీ కేసులో సతీష్ ప్రధాన ఫిర్యాదుదారు**



# ఇక స్థానిక ఎన్నికలే

## రాహుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయంపై అగ్రనేత అభినందనలు**

**సీఎం వెంట మీనాక్షి నటరాజన్, భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, నవీన్ యాదవ్**

**రాహుల్‌గాంధీకి కొత్త ఎమ్మెల్యేను పరిచయం చేసిన రేవంత్‌రెడ్డి**

**ముఖ్యమంత్రి టీమ్‌కు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ శుభాకాంక్షలు**

న్యూఢిల్లీ **నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయంపై సీఎం రేవంత్ రెడ్డిని పార్టీ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మెచ్చుకున్నారు. మంత్రివర్గం నుంచి పార్టీ కార్యకర్త వరకు ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని గెలుపు తీరాలకు చేర్చడంపై సీఎం టీమ్‌కు రాహుల్‌తో పాటు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ మిగతా 2లో...



# ఏపీ మద్యం స్కామ్.. ముంబైలో కీలక అరెస్ట్

**ముంబైకి చెందిన మనీలాండరింగ్ నిపుణుడు అనిల్ చోఖ్రా అరెస్ట్**

**ప్రధాన నిందితుడికి చెందిన రూ.77.55 కోట్లు మళ్లించినట్లు ఆరోపణ**

**డొల్ల కంపెనీలతో నిధులు బదిలీ చేసినట్లు గుర్తించిన సిట్**

**కేసులో 49వ నిందితుడిగా చేర్చిన అధికారులు**

**విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న పోలీసులు**



న్యూఢిల్లీ **నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
జగన్ ప్రభుత్వ హయాంలో సంచలనం సృష్టించిన భారీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముంబైకి చెందిన అనిల్ చోఖ్రాను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు.మిగతా 2లో...

# సదస్సు సూపర్ హిట్

(మొదటి పేజీ తరువాయి)
భారీ పరిశ్రమలకు మౌలిక సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. పరిశ్రమలు వచ్చేకొద్దీ ఆర్థిక కార్యకలాపాలు పుంజుకొంటాయని, ప్రభుత్వానికి జీఎస్టీ, ఇతర రూపాల్లో ఆదాయం వస్తుందని వివరించారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంపొందించడంలో విశాఖ సదస్సు విజయవంతమైందని, ఏకంగా 4,975 మంది ప్రతినిధులు పాల్గొనడం ఒక రికార్డు అని తెలిపారు. మొత్తం 41 సెషన్స్ నడిచాయని, తాను స్వయంగా 24 ద్వైపాక్షిక చర్చల్లో భాగస్వామినయ్యానని చెప్పారు. భవిష్యత్తు తరం పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే ఉద్దేశంతో 500 మంది విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశామని,వారిని దృష్టిలో ఉంచుకునే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెసకు మారాం. పరిశ్రమలకు ఏం అవసరమో వాటిపై దృష్టి సారించాం. గ్రీన్ ఎనర్జీ లేకుంటే గూగుల్ రాదు. ఇదంతా ఓ లింకు. అందుకే గ్రీన్ ఎనర్జీపై ఎక్కువ దృష్టి సారించాం. సూపర్ సిక్స్ అమలు చేసుకుంటూ వచ్చాం.. సంక్షేమంతోపాటు అభివృద్ధి కూడా చేస్తానని చెప్పా. అలాగే చేసి చూపిస్తున్నాను. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పా. ఇప్పటికే 24 లక్షల ఉద్యోగాలకు గ్యారంటీ ఇచ్చే పరిస్థితికి వచ్చాం. ఐదేళ్లలో 500 బిలియన్ యూఎస్ డాలర్లు పెట్టుబడులు రావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. దానివల్ల 50 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు.. కోటి మందికి ఉద్యోగాలు రావాలన్నది లక్ష్యం. ఐటీ వల్ల కొన్ని ఉద్యోగాలు పోయినా ప్రత్యామ్నాయంగా ఇతర రంగాల్లో ఉపాధి కల్పనపై దృష్టి పెడుతున్నాం."

"రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణపై దృష్టి పెట్టాం. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం. అదే సమయంలో ఈస్ట్ నుంచి వెస్ట్‌కు కూడా అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్రలో మిట్టల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటవుతోంది. దీనికి చరిత్రలో లేనంత త్వరగా అనుమతులు తీసుకొచ్చాం. నేరుగా ప్రధానితో మాట్లాడి అవసరమైన అనుమతులు తీసుకొచ్చాం. లులూ మాల్ విశాఖలో 2028కి పూర్తవుతుంది. ప్రతి పరిశ్రమ ఎన్ని ఉద్యోగాలు ఇస్తుందనే అంశంపై స్పష్టత తీసుకుంటున్నాం. అలాగే పరిశ్రమలను ఎంఎసఎంఈలతో ఎలా అనుసంధానం చేయాలన్న ఆలోచన కూడా చేస్తున్నాం. గతంలో కుటుంబానికో ఐటీ నిపుణుడు అన్నాం. ఇప్పుడు ప్రతి కుటుంబానికో ఎంటర్‌ప్రెన్యూర్.. అనేది లక్ష్యం."

### 102 పార్కులు ఖరారు.. త్వరలో మరో 77

"175 నియోజకవర్గాల్లో 175 ఎంఎసఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉన్నాం. ఇప్పటికే 102 పార్కులను ఖరారు చేశాం. ఇంకో 72 జనవరికి ఖరారవుతాయి. స్పెషల్ ఎకనామిక్ జోన్లు.. మెగా పార్కులు.. ప్రైవేటు పార్కులను అనుసంధానం చేస్తున్నాం. ఎస్ఈజెడ్, మెడ్‌టెక్ పార్కు కలిగిన విశాఖలో ప్లగ్ ప్లే సౌకర్యం కల్పించాం. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. శ్రీసిటీలో 240 యూనిట్లు ఉన్నాయి. దానికోసం ఇంకో 4వేల ఎకరాలు ఇస్తున్నాం. లక్షాయాభైవేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే 31 దేశాల నుంచి వచ్చి పరిశ్రమలు పెట్టారు. రానున్న రోజుల్లో 50 దేశాల నుంచి ఇక్కడ పరిశ్రమలు పెట్టాలన్నది లక్ష్యం. ఇదొక వినూత్నమైన పారిశ్రామిక అభివృద్ధి మోడల్."

### జగన్ 'ఎంవోయూ'లనూ ఫాలోఅప్ చేస్తున్నాం : సీఎం

జగన్ 2023లో విశాఖలో పెట్టిన భాగస్వామ్య సదస్సులో 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని చెప్పారని, అవి ఎన్ని వచ్చాయని విలేకరులు అడిగి ప్రశ్నకు.. అప్పట్లో పెట్టుబడులు పెట్టేవారిని తరిమేశారని, అప్పట్లో ఎంవోయూలు చేసుకున్నవారిలో ఎవరైనా ముందుకొస్తే ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. అప్పట్లో పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని తిట్టేసి వెళ్లిపోయారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రైవేటు ఇండస్ట్రీస్ పార్కుల ఏర్పాటుకు ఎవరైనా ముందుకొస్తే వారిని ప్రోత్సహిస్తున్నామని, ల్యాండ్ ఫూలింగ్‌కు ముందుకొచ్చినా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వపరంగా చాలా ఆదుకున్నామ న్నారు. ప్రైవేటు స్టీల్ ఫ్యాక్టరీలు లాభాల్లో ఉంటే పబ్లిక్ సెక్టార్ రంగంలో నష్టాలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. సమర్థ నిర్వహణ ఉండాలని, స్టీల్‌ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లో నష్టాల్లో నడవడానికి వీల్లేదని, ఆ బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు రాష్ట్రంలోకి వచ్చాయని వివరించారు. భాగస్వామ్య సదస్సు రెండో రోజు శనివారం విదేశీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. వచ్చే ఏడాది నవంబరులో మళ్లీ విశాఖలోనే సదస్సు నిర్వహిస్తామని, కుటుంబాలతో వచ్చి అరకు వెళ్లి కాఫీని ఆస్వాదించాలని కోరారు.

# ఇక స్థానిక ఎన్నికలే

(మొదటి పేజీ తరువాయి)
శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఢిల్లీలో ని 10 జన్‌పథ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నేతత్వంలోని టీమ్.. రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసింది.
సీఎంతో పాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఖైరతాబాద్ డీసీసీ చీఫ్ రోహిన్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి నవీన్ యాదవ్‌ను సీఎం పరిచయం చేశారు. బీఆర్ఎస్ ఇలాకాలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో పార్టీ శ్రేణుల చేసిన కృషిని వివరించారు. పార్టీ విజయం కోసం ప్రచారం మొదలు, బూత్ లెవల్ వరకు కార్యకర్తలే ముందుండి పోరాడారన్నారు. ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. అలాగే ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### ఖర్గేతో భేటీ

తర్వాత ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతో రేవంత్‌రెడ్డి బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌ను ఖర్గే అభినందించారు. ఖర్గేతో కూడా సీఎం బృందం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఇతర అంశాలపై చర్చించినట్టుగా సమాచారం. అంతకుముందు కె.సి వేణుగోపాల్‌తో కాసేపు సీఎం, రాష్ట్ర ముఖ్యనేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా పరిస్థితులను సీఎం ఆయనకు వివరించారు. జూబ్లీహిల్స్ భారీ గెలుపుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు, ఈ విషయంలో హైకోర్టు ఆదేశాలు, డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ, మంత్రి వర్గం వంటి పలు అంశాలపై చర్చించినట్టు తెలిసింది. అనంతరం సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్‌కు సంబంధించిన ఒక ప్రయివేటు ప్రొగ్రాంలో సీఎం పాల్గొన్నారు. ఈ రోజు(ఆదివారం) ఉదయం 10 గంటలకు ఢిల్లీ పర్యటన ముగించుకొని సీఎం తిరిగి హైదరాబాద్ బయలు దేరనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### యావత్ తెలంగాణ కాంగ్రెస్‌తో ఉందనే సందేశం ఇచ్చారు: పీసీసీ చీఫ్

జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీతో విజయం సాధించటం ద్వారా యావత్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీతో ఉందనే సందేశాన్ని ఓటర్లు ఇచ్చారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. రెండేండ్ల ప్రజాపాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజలు తీర్పునిచ్చారన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని చెప్పారు. ఎంఐఎం మద్దతు, డబ్బులతో కాంగ్రెస్ గెలిచిందన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బీజేపీకి డిపాజిట్ కూడా రాలేదనీ, ఆ పార్టీ నేతగా కిషన్‌రెడ్డి ఏం మాట్లాడినా ప్రజలు ఆదరించరన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై క్యాబినెట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రివర్గం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అలాగే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి కమిట్‌మెంట్ ఉందని మరోసారి గుర్తు చేశారు. బలహీన వర్గాలకు ఈ రిజర్వేషన్లు అందకుండ బీజేపీ అడ్డంకులు సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా తనను మంత్రివర్గంలోకి తీసుకుంటారంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదన్నారు. ఆ జాబితాలో తన పేరు లేదని చెప్పారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి అవాస్తవం : ఎమ్మెల్యే నవీన్ యాదవ్

ప్రజా సేవ చేసేందుకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఢిల్లీ వచ్చినట్టు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపొందిన నవీన్ యాదవ్ చెప్పారు. "నియోజక వర్గ ప్రజలు భారీ మెజార్టీతో నన్ను ఆశీర్వదించారు. వారందరికీ రుణపడి ఉంటా. కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు చెప్పడానికి ఢిల్లీ వచ్చాను. సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్‌లతో కలిసి కాంగ్రెస్ అగ్రనేతల నుంచి ఆశీర్వాదం తీసుకున్నా.." అని ఆయన తెలిపారు. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేసినట్టు కేటీఆర్ చేస్తోన్న విమర్శల్లో వాస్తవం లేదన్నారు.

# అదిహత్యే..!

## టీటీడీ మాజీ అధికారి సతీష్ మృతి కేసులో కీలక మలుపు.. హత్యగా నిర్ధారణ!



**అమరావతినవంబర్ 15** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ సహాయ విజిలెన్స్, సెక్యూరిటీ అధికారి (ఏవీఎస్‌వో) వై. సతీష్ కుమార్ మృతి కేసు కీలక మలుపు తిరిగింది. ఆయన మరణాన్ని అనుమానాస్పద మృతిగా కాకుండా హత్యగా నిర్ధరించిన రైల్వే పోలీసులు, కేసు నమోదు చేశారు. తిరుమల పరకామణిలో డాలర్ల చోరీ కేసులోని నిందితులే ఈ హత్యకు పాల్పడినట్లు మృతుని బంధువులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అనంతపురం జిల్లా గుత్తి జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.
ప్రస్తుతం గుంతకల్లు రైల్వే సీఐగా పనిచేస్తున్న సతీష్ కుమార్, గతంలో టీటీడీ ఏవీఎస్‌వోగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో పరకామణిలో జరిగిన డాలర్ల చోరీ కేసులో ఈయనే ప్రధాన ఫిర్యాదుదారుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతిలో సీఐడీ విచారణకు హాజరయ్యేందుకు గురువారం అర్ధరాత్రి ఆయన గుంతకల్లు నుంచి రైలులో బయలుదేరారు.
అయితే, శుక్రవారం ఉదయం తాడిపత్రి మండలం కోమలి రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాల పక్కన ఆయన విగతజీవిగా కనిపించారు. ఇదే కేసులో ఇప్పటికే ఈ నెల 6న ఒకసారి సీఐడీ విచారణకు హాజరైన ఆయన, రెండోసారి విచారణకు వెళ్తుండగా ఈ దారుణం చోటుచేసుకోవడం పలు అనుమానాలకు దారి తీసింది. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు హత్య కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

# బాలకృష్ణ అనుచరులు హిందూపురం వైసీపీ ఆఫీసును ధ్వంసం చేశారు: జగన్

**అమరావతినవంబర్ 15**



హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడిని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం తమ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యంపైనే జరిగిన ఒక క్రూరమైన దాడి అని ఆయన అభివర్ణించారు. టీడీపీ నేతలు, బాలకృష్ణ అనుచరులు సాగించిన ఈ దౌర్జన్యం అత్యంత హేయమైన, ఆటవిక చర్య అని మండిపడ్డారు. రాజకీయ పార్టీలే కార్యాలయాలను ధ్వంసం చేయడం, ఫర్నిచర్‌ను పగలగొట్టడం, కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం వంటివి ప్రజాస్వామ్య విలువలు ప్రమాదకర స్థాయిలో పతనమయ్యాయనడానికి నిదర్శనమని జగన్ ట్వీట్ చేశారు. ఈ దాడి సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత ఆందోళనకరమని జగన్ విమర్శించారు. వారి నిశ్శబ్దం కేవలం నిర్లక్ష్యం కాదని, అది ఒక హెచ్చరిక అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం, రాజకీయ అజెండా కోసం బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారనడానికి ఈ ఘటనే నిలువెత్తు సాక్ష్యమని ఆరోపించారు. పోలీసుల ప్రేక్షకపాత్ర వెనుక ప్రభుత్వ పెద్దల అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు.
హిందూపురంలో టీడీపీ ప్రదర్శించిన ఈ క్రూరత్వం, చంద్రబాబు నాయకత్వం ఏ విధంగా గుంపులను రెచ్చగొడుతుందో, హింసను ఎలా ప్రోత్సహిస్తుందో స్పష్టం చేస్తోందని జగన్ పేర్కొన్నారు. భయం, దౌర్జన్యాలతో రాజకీయ ప్రత్యర్థులను అణచివేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఒక ప్రభుత్వం తన ప్రత్యర్థుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కూడా కాపాడలేనప్పుడు, ఇక పాలన గురించి మాట్లాడే నైతిక హక్కును పూర్తిగా కోల్పోయినట్టేనని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది కేవలం వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను విశ్వసించే ప్రతి పౌరుడిపై జరిగిన దాడిగా భావిస్తున్నామని జగన్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఏఐ విప్లవానికి నాయకత్వం వహిద్దాం

(మొదటి పేజీ తరువాయి)
అందులో భాగంగా ఏపీ ప్రభుత్వం నైపుణ్యం అనే ప్లాట్‌ఫాంను తయారుచేసిందని చెప్పారు. రీ-డిఫైనింగ్‌లో భాగంగా ఏఐ, మానవ మేధస్సు సహకారంతో ఉత్పత్తి రంగంలో మార్పులు తీసుకురావాలన్నారు. రీ-ఇమేజింగ్‌లో అసమానతలను సంప్రదాయ కోణంలో కాకుండా ఏఐ కోణంలో చూడాలని తెలిపారు. మనుషుల్లో అసమానతలకు ఏఐ కారణం కాకూడదని, వాటిని తొలగించే వారధి కావాలని ఆకాంక్షించారు. ఏఐ కారణంగా రానున్న రోజుల్లో ఉద్యోగాల కోత వంటి భయాలు అవసరం లేదని, దీనివల్ల ఉత్పన్నమవుతున్న ప్రశ్నలు, భయాలకు వచ్చే ఐదేళ్లలో ఏపీ ఒక సమాధానంగా నిలుస్తుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో 'ఏఐ ఈజ్ రెడీ ఫర్ ఏజెంటిక్ ఏఐ' అనే నివేదికను ఆవిష్కరించారు. అనంతరం రానున్న ఐదేళ్లలో 30వేల మంది యువతకు నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, సీఐఐ భాగస్వామ్యంతో విజయవాడలో మోడల్ కెరీర్ సెంటర్ ఏర్పాటుపై ఏంవోయూ చేసుకున్నారు.

### 'క్వాంటం పాలసీ- 2025' విడుదల

క్వాంటం రంగంలో ప్రపంచంలోనే భారత్ టాప్‌లో నిలుస్తుందని, ఈ రంగంలో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు రాష్ట్రం సంసిద్ధంగా ఉందని లోకేశ్ అన్నారు. 'ఆత్మనిర్భర్ క్వాంటం- ఆంధ్రప్రదేశ్‌లో స్వదేశీ క్వాంటం స్టాక్ నిర్మాణం' అనే అంశంపై నిర్వహించిన చర్చలో మంత్రి మాట్లాడారు. క్వాంటం కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ డెవల్‌పమెంట్, టాలెంట్, నమ్మకం అనే నాలుగు పిల్లర్లపై అమరావతి క్వాంటం వ్యాలీ ఆధారపడి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా క్వాంటం పాలసీ- 2025ను ఆవిష్కరించారు. ఏటా 15 వేల మంది విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్‌లో శిక్షణ ఇస్తామని సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీ, క్వాంటం పాలసీ గురించి ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్ వివరించారు. అనంతరం లోకేశ్ సమక్షంలో 25 సంస్థలతో ప్రభుత్వం క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించి ఒప్పందాలు చేసుకుంది.

# 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు

## 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



న్యూఢిల్లీ **నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా విడుదలైన సినిమాలను, ఓటీటీ కంటెంట్లను గంటల్లోనే పైరసీ చేసి విడుదల చేస్తున్న 'ఐ-బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఒక ఫ్లాట్‌లో ఉండగా సైబర్ క్రైమ్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఇమ్మడి రవిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.
ఇమ్మడి రవి నిన్ననే ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా ఫ్లాట్‌లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐ-బొమ్మ నిర్వహిస్తున్నాడు. అతడి స్వస్థలం విశాఖపట్నం. అతడి ఫ్లాట్ నుంచి పెద్ద మొత్తంలో హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, సినిమాలకు సంబంధించిన హెచ్‌డీ ప్రింట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్‌లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని సినిమాల కంటెంట్‌ను హోల్డ్ చేశారు.

# ముఠాల మూలాలు తేల్చండి..

(మొదటి పేజీ తరువాయి)
తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.
అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్టంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ဝ

# తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఎవరున్నారు? హ్యాకర్లు సర్వర్‌లోకి ఎలా యాక్సెస్ సంపాదించారు? సర్వర్ భద్రతలో ఏమైనా లోపాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.
ఈ ఘటన కారణంగా హైకోర్టు వెబ్‌సైట్ సేవలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవడంలో, కేసుల వివరాలు తెలుసుకోవడంలో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం టెక్నికల్ బృందాలు వెబ్‌సైట్ భద్రతను బలోపేతం చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి. న్యాయవ్యవస్థకు సంబంధించిన కీలక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.


# ఏపీ మద్యం స్కామ్..ముంబైలో కీలక అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)
ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి చెందిన రూ.77.55 కోట్ల నగదును డొల్ల కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆయనపై ప్రధాన అభియోగం.సిట్ దర్యాప్తు ప్రకారం చోఖ్రా ముంబై కేంద్రంగా బినామీల పేర్లతో నాలుగు డొల్ల కంపెనీలను సృష్టించాడు. క్రిపటి ఎంటర్‌ప్రైజెస్, నైస్‌నా మల్టీ వెంచర్స్, ఓల్విక్ మల్టీ వెంచర్స్, విశాల్ ఎంటర్‌ప్రైజెస్ పేర్లతో ఉన్న ఈ కంపెనీల ఖాతాల్లోకి తొలుత లిక్కర్ సొమ్మును జమచేశారు. అనంతరం ఆ నిధులను మరో 32 వేర్వేరు ఖాతాలకు బదిలీ (లేయరింగ్) చేసి, నల్లధనాన్ని తెల్లధనంగా మార్చే ప్రయత్నం చేసినట్లు అధికారులు గుర్తించారు.అనిల్ చోఖ్రాకు మనీలాండరింగ్ కొత్తేమీ కాదని, గతంలో ఇదే తరహా నేరాలకు పాల్పడినందుకు 2017, 2021 సంవత్సరాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయన్ను రెండుసార్లు అరెస్టు చేసిందని సిట్ తెలిపింది. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత, లిక్కర్ స్కామ్ సొమ్మును వైట్‌గా మార్చేందుకు మద్యం స్కామ్ నిందితులు ఆయన్ను సంప్రదించినట్లు దర్యాప్తులో తేలింది. భారీగా కమీషన్ తీసుకుని చోఖ్రా ఈ లావాదేవీలకు సహకరించినట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# వివిధ శుభకార్యాలు లో పాల్గొన్న ఉదయభాను







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

1. మార్కండేయ బజార్ నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణం మార్కండేయ బజారుకు చెందిన వడ్డేపల్లి వీరబ్రహ్మం కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను హాజరై, కాబోయే వధువును ఆశీర్వదించారు.

2. కొలిమి బజార్ వివాహ వేడుకలో శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణం కొలిమి బజారుకు చెందిన దేవరపల్లి మస్తానరావు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు మరియు వారికి ఆశీర్వదించారు.

3. నాగమయ్య బజార్ అభిమాని ప్రవీణ్ వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణం నాగమయ్య బజార్ కు చెందిన ఉదయభాను అభిమాని లావుడియా ప్రవీణ్ వివాహం సందర్భంగా, సత్య ఎలక్ట్రానిక్స్ వెనుక ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో, సామినేని ఉదయభాను హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు మరియు ఆశీర్వదించారు.

# ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఇందిరా ప్రియదర్శిని, తంగిరాల సౌమ్య ను కలుసుకొని శాలువాతో సత్కారం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన అంకెం ఇందిరా ప్రియదర్శిని, శనివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేల్ తంగిరాల సౌమ్య కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన తంగిరాల సౌమ్య, కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధు లతో కలిసి ఇందిరా ప్రియదర్శిని కు శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె కొత్త బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు మరింత ప్రయోజనకరంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా నిర్వహణ









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో శనివారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం పాలకవర్గం కొత్తగా ప్రమాణ స్వీకరించిన సందర్భం గా ఘన మహెూత్సవాన్ని జరిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ముఖ్యంగా, ఎమ్మెల్యే సౌమ్య దేవాలయ కమిటీ చైర్మన్ మహంకాళి వెంకటేశ్వరరావు (వెంకన్న గురుస్వామి) ను శాలువాతో సత్కరించి, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యు లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆమె దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కొత్త కమిటీ సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.

ఎమ్మెల్యే ఈ దేవాలయ చారిత్రక ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, 1890%-%91 సంవత్సరాలలో నిర్మించబడిన ఈ ఆలయం భక్తుల విశేష పూజలతో, గ్రామం లోని ఆధ్యాత్మిక కాంతిని నిలిపివస్తోందని వివరించారు. సీతారామాంజనేయ స్వామి అనుగ్రహంతో ఈ ఆలయం ప్రాంత ప్రజలకు శాంతి, సమృద్ధి మరియు సాత్వికతకు నిలయంగా ఉంటుందని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకరించిన కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసి దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో భక్తులు, స్థానిక ప్రజలు, ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తి, విశ్వాసం, సేమ ఈ మూడు లక్షణాల ప్రతీకగా, నందిగామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన మహెూత్సవం స్థానిక ప్రజలకు ఒక ఆధ్యాత్మిక ఉత్సవంగా మారి చిరస్థాయిగా నిలిచిపోయింది.

# ఇమాము మౌజన్లంకి గౌరవ వేతనం మంజూరు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ, శనివారం: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 90 కోట్ల రూపాయలు విడుదల చేయడాన్ని పురస్కరించుకుని, నందిగామ పట్టణంలోని కాకాని నగరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రధాన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా, మైనారిటీ నేతలు, తెదేపా కూటమి నాయకులు, స్థానికులంతా ఒక చోట చేరి భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ప్రభుత్వ విప్ సౌమ్య స్వయంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ ఇమాము, మౌజన్లుకు గౌరవ వేతనాన్ని మంజూరు చేసిన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం, ప్రజల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రత్యేకంగా గుర్తించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ఈ ప్రభుత్వ నిర్ణయాలు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకోబడినవి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ప్రజలకు మంచి పాలనను అందించడానికి మద్దతు అందిస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు, తెదేపా మైనార్టీ నేతలు, కూటమి నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్ల గృహప్రవేశం, రామాంజనేయ వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవం కార్యక్రమాలలో తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

శనివారం కంచికచర్ల టౌన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెదేపా నేత, కాకతీయ ఫౌండేషన్ డైరెక్టర్ అట్లూరి రాఘవ (చిన్న) గృహప్రవేశ మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మరియు ఇతర కూటమి నేతలు కూడా హాజరయ్యారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

వీరులపాడు :వెల్లంకి గ్రామంలో మల్లెల నాగేశ్వరరావు రామాంజనేయ వే బ్రిడ్జ్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. బ్రిడ్జ్ యాజమాన్యానికి ఆమె శుభాకాంక్షలు తెలియజేసి, ప్రాంతీయ ప్రజల సరళమైన ప్రయాణానికి ఈ సదుపాయం కీలకమని పేర్కొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర పర్వదినం వేడుకలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర%-% స్వర్ణాంధ్ర పర్వదినం కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు చైతన్య విద్యాలయం ప్రాంగణంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కృష్ణకుమారి మాట్లాడుతూ పిల్లలు తీసుకోవాల్సిన ఆరోగ్య, శుభ్రత జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజు,శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, శ్రీ చైతన్య విద్యాలయం ప్రిన్సిపల్ రమేష్, శానిటేషన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

## ఎకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

### ఎసీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న



**ఎమ్మిగనూరు, నవంబర్, 15,(రిపబ్లిక్ న్యూస్)**

భూమి,భుక్తి,విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారికి సంస్మరణ సభలు నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు ఎమ్మిగనూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కామ్రేడ్ బాలరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు సభ మౌనం పాటించింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం మరియు నూతన ప్రజాస్వామిక వ్యవస్థ కోసం పోరాడి అసువులు బాసిన అనేక మంది అమరవీరులకు లాల్ సలాం తెలిపారు. శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం, నక్సల్ బరి, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు ఎంతో స్ఫూర్తిని అందించాయన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కార్మిక హక్కులు కోసం,రైతాంగానికి భూపోరాటలు నిర్వహించి తమ చివరి శ్వాసవరకు విప్లవోద్యమానికి అంకితమైన కామ్రేడ్స్ తిక్కన్న,ఉరుకుందప్ప, గోకారి,నరసింగప్ప గారి విప్లవస్ఫూర్తిని గుర్తుచేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ఉద్యమకారులను హత్య చేస్తున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏం చెప్తే అది కూటమి ప్రభుత్వం అనుసరిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ ఐ.ఎఫ్.టి.యు నాయకులు ఏఐకేఎంఎస్ జిల్లా రాముడు, జయరాజ్,మల్లేష్,రాజు,ఎల్లప్ప,పివైఎల్ నాయకులు రాజు,మాబాష,సుధీర్,వీరేంద్ర పాల్గొన్నారు.

# "స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో పట్టాభిరాం జగ్గయ్యపేట పరిశుభ్రతా పర్యటన నిర్వహించారు

**"మన పరిశుభ్రత %-% మన ఆరోగ్యం" అవగాహన డ్రైవ్ లో భాగంగా నగరాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక సమీక్షా సమావేశం"**



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేటలో స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర (%ూూూ%) కార్యక్రమం కింద, రాష్ట్రవ్యాప్తంగా "మన పరిశుభ్రత %-% మన ఆరోగ్యం" అనే శ్లోగన్‌తో అవగాహన డ్రైవ్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభిరాం,స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్, జగ్గయ్యపేట పట్టణాన్ని సందర్శించి పరిశుభ్రత, %ఘుర్వ- ఘఖఘుస్రవ ఎవత్%, సామాజికభాగస్వామ్యం వంటి అంశాలనుపరిశీలించారు. ప్రత్యేక సమీక్షా సమావేశంలో, పట్టాభిరాం తో పాటు నెట్టెం రఘురాం, మాజీ మంత్రి మరియు %ఖణజజ% బ్యాంక్ చైర్మన్, ప్రధాన అతిథులు పాల్గొన్నారు. స్థానిక సమస్యలు, మున్సిపాలిటీ పనితీరు, పరిశుభ్రత చర్యలు, కాలుష్య నివారణ, డ్రెయినేజ్ నిర్వహణపై సమగ్ర చర్చ జరిగింది. పట్టాభిరాం మాట్లాడుతూ, మున్సిపల్ యంత్రాంగం మరింత చురుకుగా పనిచేయాలి, అవసరమైతే సాంకేతిక సహాయం, నిధులు, పరికరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పాఠశాలలు, సంఘాలు, సాయుధ దళాలు, డ్వాక్రా సమూహాలతో కలసి ప్రజల్లో శాశ్వత అవగాహన పెంపొందిం చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. నెట్టెం రఘురాం మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి మరియు పరిశుభ్రత ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలు అని, ప్రభుత్వం, మున్సిపాలిటీ, ప్రజల సహకారంతో పట్టణాన్ని పూర్తిగా శుభ్రమైన మోడల్ టౌన్‌గా మార్చవచ్చని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాబోయే వారాల్లో %ూూూ% కార్యక్రమం వేగవంతం కానుందని అధికారులు తెలిపారు.

# కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో భారీగా నియామకాలు..

## 15 వేల పోస్టులకు నోటిఫికేషన్




**నవంబర్, 15,(రిపబ్లిక్ న్యూస్)**


దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి(ఎన్వీఎస్)లలో ఖాళీగా ఉన్న దాదాపు 15 వేల పోస్టుల భర్తీకి సీబీఎస్ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. టీచింగ్, నాన్ %-% టీచింగ్ పోస్టుల భర్తీకి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నెల 14 నుంచే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తులకు తుది గడువు డిసెంబర్ 4 గా పేర్కొంది. అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీఎస్), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ సహా లైబ్రేరియన్ వంటి నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ లో 9,126 పోస్టులు, నవోదయ విద్యాలయ సమితిలో మొత్తం 5,841 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. అర్హతలు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి పీజీ, బి.ఎడ్, బి.లైబ్రరీ సైన్స్, ఎం.కాం, బి.కాం, బి.టెక్/ బీఈ, ఏదైనా డిగ్రీ.. పోస్టులకు అనుగుణంగా అర్హతల్లో మార్పులు ఉంటాయి. పూర్తి వివరాలకు అధికారిక నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు తెలిపింది. వయోపరిమితి: 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు (పోస్టును బట్టి మార్పులు). నిబంధనల మేరకు రిజర్వేషన్ల ప్రకారం సడలింపు ఉంటుంది. ఎంపిక విధానం: రెండంచెల రాత పరీక్ష, ఆ తర్వాత ఇంటర్వ్యూ, స్టెనోగ్రాఫర్ పోస్టుకు స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారు.

# విజయవాడలో నెట్టెం రఘురాం కొండూరు రవీందర్‌రావు సమావేశం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** మాజీ మంత్రి మరియు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్ చైర్మన్ మరియు మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావును సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన శాలువా మరియు మెమెంటోని అందజేసి, కోఆపరేటివ్ రంగ అభివృద్ధికి రవీందర్‌రావు సేవలను ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డీసీసీబీ పరిధిలోని సహకార సొసైటీల ఆర్థిక బలోపేతానికి అవసర మైన చర్యలపై చర్చ జరిగింది. నెట్టెం రఘురాం %CMA Norms% ప్రకారం ఉన్న ?40 లక్షల క్రెడిట్ లిమిట్ పెంచాలని, %NABARD% ద్వారా రైతులకు అందే క్రాప్ లోన్‌లలో లిమిట్ తగ్గకుండా అవసరమైతే పెంపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, %MSME% ప్రాజెక్టుల ద్వారా గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి మరింత చేయూత అందించాల్సిన అవసరం, మార్గదర్శకాలు మరియు ఫండింగ్ సపోర్ట్ బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ డీసీసీబీకి రావడం ద్వారా రెండు సంస్థల మధ్య అనుభవాల మార్పిడి, ఉత్తమ పద్ధతుల పంచుకోవడం, పరస్పర సహకారం పెంపొందించడం సాధ్యమని రవీందర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యాం మనోహర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం సానుకూల వాతావరణంలో సాగింది మరియు భవిష్యత్ కోఆపరేటివ్ బ్యాంకింగ్ ప్రగతికి కీలకమైన అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి.

## శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గృహప్రవేశ మహోత్సవాల్లో ప్రత్యేక అతిథిగా హాజరై ఆశీర్వచనాలు





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్15 (రిపబ్లిక్ న్యూస్)**పెద్ద మోదుగుపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం రామారావు నూతన ఇల్లు గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా హాజరై కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంట్లో సుఖశాంతులు,అభివృద్ధి ఉండాలని ఆకాంక్షించారు.నందిగామ మండలం దాములూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు గాదెల వెంకట నరసింహారావు, లగడపాటి శ్రీనివాసరావు వారి కొత్త ఇల్లు గృహప్రవేశ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు మరియు కొత్త ఇల్లు సుఖశాంతులు, అభివృద్ధి కలిగించాలని ఆశీర్వదించారు.

## మైనార్టీ సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా.



**ఓబులవారిపల్లి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లె మండలం చెన్నరాజుపాడు గ్రామానికి చెందిన సుంకేసుల రఫీని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శిగ నియమించినందుకువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు జారీ అయిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథరెడ్డి రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ ప్రభుత్వ విప్పు కొరముట్ల శ్రీనివాసులు రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాషా ఓబులవారిపల్లె మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ నాకిచ్చిన ఈ పదవిని చిత్తశుద్ధితో మైనారిటీ సంక్షేమానికి అభివృద్ధికి తప్పక కృషి చేస్తానని తన వంతు సాయంగా ముందుంటానని తెలియ చేశారు

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం





**పాములపాడు నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి-సి.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులచే గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయంలో రకరకాల కథల పుస్తకాలు, విజ్ఞానానికి, వినోదానికి, భారత దేశ చరిత్ర గురించి, స్వాతంత్ర సమరయోధుల గురించి, రాజ్యాంగం గురించి, ఉద్యోగాల గురించి, స్వయం ఉపాధి గురించి రకరకాల పుస్తకాలు ఉంటాయన్నారు. అదేవిధంగా ప్రతిరోజు దినపత్రికలు కూడా అందరికీ అందుబాటులో కనుక ప్రతి ఒక్కరూ ఉదయం సాయంత్రం గ్రంధాలయానికి వచ్చి చదువుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు వెంకటేశ్వర్లు ,రవి, పరమేష్, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోగినేని ఆదినారాయణ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్.



**ఓబులవారిపల్లి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.**రైల్వే కోడూరు పట్టణం శాంతినగర్ వాస్తవ్వులు జోగినేని ఆదినారాయణ మరణించారని తెలుసుకొని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ శనివారం ఆయన భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదకర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

## యూనివర్సిటీ విద్యార్థుల పిలుపు.





**ఓబులవారిపల్లి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.**
గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు వాటిని దూరంగా ఉంచాలని వాటి గురించి యువతకు అవగాహన కలిగించాలని రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట లోని హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు గ్రామీణ ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చారు ఓబులవారిపల్లె మండలంలోని కొర్లకుంట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన యోగ కార్యక్రమం అనంతరం గ్రామీణ ప్రాంత ప్రజలకు వారు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ధూమపానము మద్యపానము గంజాయి మొదలగు మాదక ద్వ్యాలపై యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు వాలంటీర్లుగా గత నాలుగు రోజుల నుండి పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ శనివారం విద్యార్థులకు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ మాదకద్రవ్యలపై -అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఉద్యాన కళాశాల విద్యార్థులు వారికి యోగా, వ్యాయామం స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సంస్థ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. నిశ్చల మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి హరి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత ఎక్కువగా మద్యపానం ధూమపానం ఇతరత్రా చెడు వ్యసనాలకు లోనఅవుతున్నారని ఈ విధానం దేశ అభివృద్ధికి దోహదపడదని తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంత పెద్దలు యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి మంచి మార్గంలో నడిపించాలని విద్యార్థులకు క్రమశిక్షణ బోధించాలని వారు సూచించారు అంతే కాకుండా గ్రామాలలో రోడ్లు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలియజేసారు, ఉద్యాన కళాశాల వాలంటీర్లు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే. వెంకట సతీష్, డాక్టర్ హరి వర ప్రసాద్, డాక్టర్ పి.శ్రీలత, డాక్టర్ ఆస్మా సిద్దిఖా, ఫిజికల్ డైరెక్టర్ వై.రవి శంకర్ ప్రాథమిక పాఠశాల టీచర్లు సిబ్బంది ఏ ర్యాలీలో పాల్గొనడం జరిగింది

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ.



**ఓబులవారిపల్లి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి పంచాయతీలోని లింగిరెడ్డిపల్లి గద్దలరేవుపల్లి మరియు పుల్లం పేట మండలం రాజు గారి పల్లి గ్రామస్తులకు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ చౌరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి స్వగృహం నందు చికిత్స నిమిత్తం ఓబులవారిపల్లి మండల బిజెపి అధ్యక్షులు మూక్కా రూపేష్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు,లింగిరెడ్డిపల్లి గ్రామం అయ్యపతి సుబ్బమ్మ కు 4,37,95 రూపాయలు,మరియు గద్దలరేవుపల్లి పంచాయతి పండేటి రాజేష్ యశ్విత 4,05,68 రూపాయలు, అలాగే పుల్లంపేట మండలం రాజుగారిపల్లి గ్రామం నాగ సుబ్బారెడ్డికి 6,72,75 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా లబ్ధిదారులుసహాయం సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, భారతీయ జనతా పార్టీ ఎంపీ పురందేశ్వరి కి ధన్యవాదాలు తెలియజేశారు , ఈ కార్యక్రమం లో ఓబుళవారిపల్లి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి, పుల్లంపేట మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు రమణయ్య,శ్రీనివాసులు,శంకరయ్య, నరేంద్ర రాజు, ఈశ్వరమ్మ, లక్ష్మికర్ రెడ్డి,దుర్గ రెడ్డి,సిద్ధ రెడ్డి, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరం

**జిల్లాలో ఏడాదిలో 675 కేసులు నమోదు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
మైనర్ డ్రైవింగ్ చట్టప్రకారం ఘోర నేరమని, దీనివల్ల తెలిసీ తెలియక జరిగే రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను శాశ్వత విషాదాల్లోకి నెడుతున్నాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. 2025 జనవరి నుంచి అక్టోబర్ వరకు జిల్లాలో మొత్తం 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. మైనర్లకు వాహనాలు అందించడం తల్లిదండ్రుల పెద్ద బాధ్యతా లంఘనమని, ట్రాఫిక్ నిబంధనలు తెలియని వయసులో వాహనం నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఏ చిన్న నిర్లక్ష్యం కూడా “కారణం లేని మరణం”గా మారే ప్రమాదం ఉందని, పిల్లలను ప్రమాదాలకు దూరంగా ఉంచడం తల్లిదండ్రుల మొదటి కర్తవ్యమని సూచించారు. జిల్లాలో పలు ప్రదేశాల్లో, పాఠశాలలు. కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతున్నట్టు అన్నారు. మితిమీరిన వేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, సైలెన్సర్ తీసి విన్యాసాలు చేయడం వంటి చర్యలపై కూడా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడుపుతున్నట్లు గుర్తిస్తే మొదటి తప్పిదమైతే తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి వదిలివేస్తామని,రెండోసారి పట్టుబడితే ?5,000 జరిమానా,అలాగే మైనర్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే వాహన యజమాని/తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తాం అని హెచ్చరించారు.
రహదారి ప్రమాదాలను అరికట్టి ప్రజలు సురక్షితంగా ప్రయాణించేందుకు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నట్టు ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే పోలీసుల ప్రధాన లక్ష్యం

**ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఐజి ఎస్పీ ఆదేశాలు**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ప్రతి శనివారం ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీయస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పటిల్ ఐపీయస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.
ఈ నేపథ్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ పరిధుల్లో అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.
మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాల్సిన అవసరాన్ని అధికారులు సూచించారు. బైక్ పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని తరచూ సూచిస్తున్నారు.

# ఘనంగా జన జాతీయ గౌరవ్ దివాస్



**ఎమ్మిగనూరు, నవంబర్, 15,(రిపబ్లిక్ న్యూస్)**
బహుజన సమైక్య సమితి మరియు బిఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు గిరిజన, ఆదివాసి తెగల నాయకుడు బిర్సా ముండ జయంతి ని ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఘనంగా జరిపారు. బిర్సా ముండా లాంటి వీరుడు గొప్ప స్వతంత్ర సమరయోధుడిని దేశ ప్రజలందరూ స్మరించుకోవాలి అని బి ఎస్ ఎస్ వ్యవస్థాపకులు రామతీర్థం అమ్రేష్, గడ్డం నాగేంద్ర లు పేర్కొన్నారు, ఎమ్మిగనూరు పట్టణ ఎస్సై శ్రీనివాసులు ఏఎస్ఐ కిష్టప్ప నాయక్ ముఖ్య అతిథులుగా జన జాతీయ గౌరవ దివాస్ ను బిర్సా ముండా ను స్మరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి తదానంతరం పత్రికా సమావేశంలో వీరు మాట్లాడుతూ జన జాతీయ గౌరవ దివాస్ బిర్సా ముండా జయంతి రోజున జరుపుకోవడం గర్వకారణమన్నారు, బీర్సా ముండా నిరుపేద గిరిజన తెగలలో ఝూర?ండ్ రాష్ట్రం, కుంతీ జిల్లా, ఉలిహతు గ్రామంలో సుగుణ ముండ, కర్మి హటు తల్లిదండ్రులకు 15-నవంబర్-1875 లో జన్మించాడని తెలిపారు, ఈయన పాశ్చాత్య దేశాల చరిత్ర, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని ఆకలింపు చేసుకొని బ్రిటీశీయులు మన దేశానికి చేస్తున్న మోసాన్ని పసిగట్టి సర్దారీ ఉద్యమంలో భాగస్వామ్యమై అనేక పోరాటాలు చేసి భారతదేశం కోసం 25 ఏళ్ల చిన్న వయసులోనే 09-జూన్-1900 సంవత్సరంలో ప్రాణాలు అర్పించాడని అన్నారు, ఇటువంటి మహానుభావుల ఆశయాలు, సాధనల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ నటరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు ప్రతాప్, బిఎస్ఎస్ నాయకులు నాగార్జున, వినోద్ మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ఆరోగ్యం

## - వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతను పాటించాలి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నన్నూరులో ర్యాలీ,

### మొక్కల నాటకం -ప్లాస్టిక్ తగ్గింపు, నీటి సంరక్షణ, టాయిలెట్ వినియోగంపై కలెక్టర్ సూచనలు








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
పరిశుభ్రమైన సమాజం ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శనివారం ఓర్వకల్లు మండలం నన్నూరు పంచాయతీలో స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత" ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.
కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, నీటి వనరుల సంరక్షణ, పరిశుభ్రతపై ఈరోజు అవగాహన చేపట్టారని చెప్పారు.
ప్రతి ఒక్కరూ రోజు రెండు సార్లు స్నానం చేయడం, భోజనం ముందు%-%తర్వాత చేతులు కడుక్కోవడం, వారానికి ఒకసారి గోర్లు కట్ చేసుకోవడం వంటి అలవాట్లు తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. చిన్న వయస్సు నుంచే అలవాట్లు నేర్పితే జీవితాంతం వాటిని కొనసాగించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తల్లిదండ్రులకు తెలిపారు.ప్రభుత్వం నిర్మించిన టాయిలెట్లను వాడకపోవడం వల్ల మహిళలు రాత్రివేళ బయటికి వెళ్లాల్సి వచ్చి ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. టాయిలెట్లను కోళ్ళ చెరలు లేదా వస్తువుల నిల్వ కోసం ఉపయోగించడం ఆపాలని సూచించారు. బయట మలవిసర్జన ద్వారా మట్టి%-%నీరు కలుషితం అవుతాయని, ఆ కారణంగా ఎన్నో రోగాలు వ్యాపిస్తాయని చెప్పారు.
పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న కారణంగా ప్రతి 10 మందిలో 5 మందికి క్యాన్సర్ వచ్చే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
భవిష్యత్తు తరాలకు ఆస్తులకంటే శుభ్రమైన గాలి, నీరు, నేల ఇవ్వడం ముఖ్యమని చెప్పారు.
ప్లాస్టిక్ చెత్తను తడి%-%పొడి చెత్తగా వేరు చేసి శానిటేషన్ కార్మికులకు ఇవ్వాలని, ఇంటి బయట చెత్త వేయకుండా డోర్%-%టు%-%డోర్ సేవను వినియోగించాలని సూచించారు.

**వ్యవసాయంపై కీలక సూచనలు**
ఈ ప్రాంతంలో వరి పంటకు అధిక నీరు అవసరం కావడంతో నీటి కొరత వచ్చే ప్రమాదం ఉందని, బదులుగా కందులు, శనగలు, ఆముదం వంటి పంటలు పండిస్తే మంచి లాభాలు వస్తాయని తెలిపారు. పెస్టిసైడ్లు, ఎరువులు అధికంగా వాడటం వల్ల మట్టి నాశనమవుతుందని, నీటి వసతి ఉన్నచోట ఆర్గానిక్ ఫార్మింగ్ చేయాలని సూచించారు.
ప్రకృతి వ్యవసాయంలో 4 వేల పెట్టుబడి పెడితే 60%-%70 వేల వరకూ లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా బహుళ పంటలు వేస్తే నష్టాల నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువని తెలిపారు. గొర్రెలతో పాటు ఆవులను కూడా పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు.

**అక్షరాస్యత%-%చిన్నారుల విద్యపై ఆందోళన**
జిల్లాలో అక్షరాస్యత 56 శాతం మాత్రమే ఉందని పేర్కొన్నారు. వలసలు వెళ్లే సమయంలో పిల్లలను వెంట తీసుకెళ్లడం వల్ల వారి విద్యకు అంతరాయం కలుగుతోందని చెప్పారు. సీజనల్ హాస్టళ్లను ఈ కోసం ఏర్పాటు చేశామని, పిల్లలను వెంట తీసుకెళ్లకుండా హాస్టళ్లలో చేర్పించాలని కోరారు.పిల్లల ఆరోగ్యం, మిడ్‌డే మీల్, తల్లిదండ్రుల పాత్ర ప్రాముఖ్యతను వివరించిన కలెక్టర్, చిన్న వయస్సులో ఆడపిల్లల వివాహాలు చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. 18 ఏళ్లు వచ్చిన తర్వాతే పెళ్లి చేయాలని తల్లిదండ్రులను కోరారు.తరువాత స్కూల్ వంటగదిని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం భోజనం అందించాలంటూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, ఎంపిడిఓ నాగ అనసూయ, తహసిల్దార్ విద్యా సాగర్, డీ ఎల్ డి ఓ రమణ రెడ్డి, సర్పంచ్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు అమ్మకాలు: ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



**ఎమ్మిగనూరు, నవంబర్, 15,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరులో కల్లు దుకాణదారులు ఆరోగ్యానికి హానికరమైన కల్తీ కల్లును విక్రయిస్తున్నారని, అయినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అధికారుల అండతోనే కల్తీ కల్లు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, దీనిపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని, తమ వారు ఎవరైనా కల్తీకి బానిసలవుతున్నారా అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. మత్తు పదార్థాలతో కల్లును తయారు చేస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పరిసరాల శుభ్రతే ఆరోగ్య భద్రత

### ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయ శ్రీ

### మెడికల్ కళాశాలలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద



**అనంతపురం వైద్యం, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలలో పరిశీలన పరిశుభ్రత బహిరంగ మలవిసర్జన నివారణ అనే అంశాలపై వైద్య విద్యార్థులకు, శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభ్రత శరీరానికి కాదు పరిసరాలకు కూడా ఉన్నప్పుడే మన అందరి ఆరోగ్యం బాగుంటుందని, అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జన వలన అనేక సూక్ష్మజీవుల వలన కలిగే జబ్బులు సంక్రమిస్తాయని గ్రామాలలో ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య విద్యార్థులపై ఉందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ ప్రతిరోజు మన పరిసరాలు పరిశుభ్రత కోసం పది నిమిషాలు కేటాయించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధు మాట్లాడుతూ మనం మాత్రమే ఆరోగ్యంగా ఉండడం కాదు, మన పరిసరాలను కూడా ఆరోగ్యంగా ఉంచినప్పుడే వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయని, రోగాన్ని నయం చేయడం కంటే అది రాకుండా చూసుకోవడం ఉత్తమమని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర నోడల్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో క్రమం తప్పకుండా స్వర్ణంద్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మన సమాజాన్ని తయారు చేయడంలో వైద్యుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ భవాని, డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ నీరజ, డాక్టర్ కుష్బూ, డాక్టర్ రియాజ్, డాక్టర్ నవాజ్, డాక్టర్ పునర్జీవన్ కుమార్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పాటు పడుతుంది :కర్నూలు ఎంపీ



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం నాడు,రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పాటు పడుతుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.ఎంపీ తన సొంత గ్రామమైన పంచలింగాలలోని పాండురంగ స్వామి ఆలయంలో ఎంపీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తునారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామం టీడీపీ నాయకులు కృష్ణ యాదవ్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మట్కా స్థావరాలపై పోలీసుల దాడులు ఇద్దరు అరెస్ట్



**గుత్తి నవంబర్ 15(రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలో మట్కా స్థావరా లపై పోలీసులు భారీ స్థాయిలో దాడులు నిర్వహించారు.గుత్తి సీఐ రామారావు,ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.అమృత టాకీస్ వెనకాల కాలనీ ప్రాంతం,అలాగే గుంత కల్లు రోడ్లోని అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో శనివారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ చర్యల్లో భాగంగా నగదాని శివ, దూదేకుల ముబారక్ అనే మహి ళను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు వారి వద్ద నుంచి రూ. 62,000 నగదు,పెద్ద మొత్తంలో మట్కా చీటీలను స్వాధీనం చేసు కుని కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో ఏఎస్ఐలు నాగమణి క్యం,రామాంజనేయులు,అలాగే పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.పోలీసులు మట్కా కా ర్యకలాపాలను నిర్మూలించేందు కు ఇలాంటి దాడులు కొనసాగు తాయని తెలిపారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వన భోజనం





**గుత్తి నవంబర్ 15 (రిపబ్లిక్ లిన్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని సూర్య వంశ వడియా రాజుల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గుత్తి అనంతపురం, రోడ్ నందు ఉన్న, ఆంజనేయ స్వామి సన్నిధిలో, కార్తీక మాస వన భోజనం కార్యక్రమం సందర్భంగా, గుత్తి మరియు, పామిడి ఇంచార్జి, గుమ్మనూరు, ఈశ్వర్ ముఖ్య అతిధిగా విచ్చేసిన తరుణంలో, వడ్డెర సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు ముందుగా ఆంజనేయ స్వామి దర్శించుకుని కార్తీక మాసం వనభోజ కార్యక్రమంలో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఈరోజు నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే వడ్డే హంపన్న జయంతి ఉత్సవాలు జరుపుకునేందుకు అవకాశం కల్పించిన టువంటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చికెన్ సీనా పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి, బత్తల మారుతి ప్రసాద్, దేరంగుల లక్ష్మీదేవమ్మ, సూర్య వంశ వడియా రాజుల అధ్యక్షులు, పీట్ల చిరంజీవి, తిరుపతయ్య, హనుమంతు, చంద్ర, నాగరాజు, రాజు, మునేష్, వడ్డెర, బంధువులు పాల్గొనడం జరిగింది.

## బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యం

### విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బాల్య వివాహాల నిర్మూలన, వరకట్న నిషేధం అంశాలపై ఆర్డీవోలు, పోలీస్ అధికారులు, ఎన్జీవోలతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎడ్యుకేషన్, పోలీస్, స్త్రీ%-%శిశు సంక్షేమ శాఖలతో పాటు ఎన్జీవోలు కీలకంగా పనిచేయాలని ఆదేశించారు.8వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బాల్యవివాహాల అనర్థాలు, గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ విషయాలపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులకు కూడా బాల్యవివాహాల ప్రమాదాలపై వివరించాలని సూచించారు.
సచివాలయాల్లో మహిళా పోలీసుల ద్వారా బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, గ్రామస్థాయి కమిటీలతో ఫాలోఅప్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
వరకట్న నిషేధ చట్టం %-% 1961 అమలు పరిస్థితులపై సమీక్షిస్తూ, కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లలో ఎక్కువ కేసులు నమోదవుతున్నట్లు ఐసిడిఎస్ పీడీ సమావేశంలో తెలిపారు. వరకట్నం చట్టవిరుద్ధమైందని, అయినప్పటికీ ఇప్పటికీ కొనసాగుతున్న ప్రవర్తన పట్ల కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల్లో మార్పు రావడం అవసరమని పేర్కొన్నారు.
సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు%-%ఆదోని ఆర్డీవోలు అజయ్ కుమార్, సందీప్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, ఐసిడిఎస్ పీడీ విజయ, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా

# మంచి పోషకాహారాన్ని అందించాలి

**వెనుకబడిన మండలాల్లో బరువు-ఎత్తు సమస్యలపై కీలక ఆదేశాలు ఆరోగ్య అవగాహన కోసం తల్లులతో వాట్సప్ గ్రూపులు తప్పనిసరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా, వయసు%-%ఎత్తుకు తగ్గ బరువు కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సిడిపిఓలకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో మహిళా, శిశు సంక్షేమ విభాగంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల్లో పోషకాహారం లోపాన్ని నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు అంగన్వాడీ కేంద్రాలు కచ్చితంగా తెరుచుకోవాలని, పిల్లల హాజరు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని, పిల్లల బరువు%-%ఎత్తు వివరాలను క్రమం తప్పకుండా పరిశీలించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలనీ, తల్లులకు పిల్లల శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని తెలిపారు.పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లులతో నేరుగా మాట్లాడి ఆరోగ్య సూచనలు ఇవ్వాలని, అలాగే పోషకాహారం లోపం ఉన్న పిల్లల తల్లులతో వాట్సప్ గ్రూపులు సృష్టించి, వాటిలో పోషకాహార వీడియోలు, సూచనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిడిపిఓలు, సూపర్వైజర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలని, స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, తప్పుడు నమోదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శిథిలమైన అంగన్వాడీ భవనాల్లో పిల్లలను ఉంచవద్దని, అలాంటి ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహించాలని సూచించారు. కేంద్రాల వద్ద స్థలం ఉంటే తప్పనిసరిగా కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసి, పచ్చికూరలు, కాయగూరలు పండించి పిల్లల ఆహారంలో ఉపయోగించాలని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా రూపొందిస్తున్న వీడియోలను అంగన్వాడీ టీవీల్లో ప్రదర్శించాలని సూచించారు.
గర్భవతులకు టేక్-హోమ్ రేషన్ కింద అందించే 11 ఐటమ్స్‌ను పూర్తి స్థాయిలో, రేషన్ వచ్చిన రెండు రోజులలోపు పంపిణీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
మద్దికెర, హాలహర్వి, మంత్రాలయం మండలాల్లో పిల్లలు వయసుకు తగ్గ బరువులో వెనుకబడి ఉన్నారని, కృష్ణగిరి, కల్లూరు, హాలహర్వి మండలాల్లో ఎత్తుకు తగ్గ బరువు సమస్య తీవ్రమైందని కలెక్టర్ వివరించారు. అలాగే ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో మద్దికెర, ఆలూరు, కర్నూలు అర్బన్ మండలాలు వెనుకబడి ఉన్నాయని గుర్తుచేశారు. రెండునెలల్లో ఈ అన్ని అంశాల్లో గణనీయ పురోగతి సాధించాలని ఆయా సిడిపిఓలకు ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో ఐసిడిఎస్ పీడీ విజయ, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు


## హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడిని ఖండించిన అనంత



**అనంతపురం రామ్ నగర్, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు సృష్టిస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే శనివారం హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడి జరిగిందన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి బాధ్యులు ఎవరో సీసీ కెమెరాల్లో రికార్డయి ఉందని, తక్షణం వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని పోలీసుశాఖను కోరారు. ప్రజలకు మంచి చేయడం చేతగాక ప్రశ్నిస్తే ఇలా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేయడం, సిబ్బందిని విచక్షణా రహితంగా కొట్టడం హేయనీయమని పేర్కొన్నారు. ఈ రోజు అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని, ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని హితవు పలికారు.

# నందిగామలో ఘనంగా వధూవరుల వివాహ వేడుక

## మాజీ ఎమ్మెల్యే జగన్మోహన రావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ ఆశీర్వాదం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నందిగామ మండల ఎంపీపీ పెసరమేల్లి రమాదేవి %-% బెజవాడ వినీత్ వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. వధూవరులకు అక్షింతలు వేసి దీవించిన నాయకులు అనంతరం కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమలగిరిలోనే ప్రత్తి కొనుగోలు ప్రారంభం

## రైతులకు పెద్ద ఉపశమనం -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక చొరవ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పరిసరాల్లో ప్రత్తి పండించే రైతులకు శుభవార్త. ఇకపై గుంటూరు వరకూ వెళ్లకుండా స్థానికంగానే ప్రత్తిని విక్రయించుకునే అవకాశం లభించింది. నందిగామ మార్కెట్‌యార్డు వద్ద ఇటీవల సీసీఐ ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. రైతుల సమస్యలను గుర్తించిన స్థానిక శాసనసభ్యు రాలు తంగిరాల సౌమ్య ముందుకు వచ్చి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, సమీపంలోని తిరుమలగిరి సాంబశివ కాటన్ మిల్ వద్దనే ప్రత్తి కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయించారు.ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ మాట్లాడుతూ మంగళవారం నుంచి రైతులు ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకుని తిరుమలగిరిలోనే తమ ప్రత్తిని సులభంగా విక్రయించుకోవచ్చని తెలిపారు.స్థానికంగా ఈ సౌకర్యం లభించ డంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రవాణా ఖర్చులు, సమయ నష్టం, గిరాకీసమస్యలు తగ్గిపోవడంతో రైతులకు నిజమైన ఉపశమనం లభించనుందని చెప్పారు. ఈ ఏర్పాట్లకు కృషి చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు ఎడి, సెక్రటరీలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం రానున్న ప్రత్తి సీజన్‌లో ప్రాంతంలోని వేలాది మంది రైతులకు మేలు చేయనుందని వ్యవసాయ వర్గాలు అభినందిస్తున్నాయి.

# నూతన గృహప్రవేశానికి పాల్గొన్న బీఎస్పీ పార్టీ నాయకుడు ముఖ్య అతిథులు మన్నేలరామాంజనేయులు





**గుత్తి నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుట్టమీద కాలనీలో నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా గుత్తి మండలం బీఎస్పీ పార్టీ నాయకుడు యం రామాంజనేయులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకుడు యం రామాంజనేయులు రాముడు సంజీవ గద్దల మోహన్ బాబు ఓబులపతి నరసింహులు రంగనాయకులు పవన్ రంగముని రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాటసాని రాంభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శిఇక్బాల్ భాష



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు,వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మరియు యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి ని గ్రామ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ లో స్టేట్ అండర్ 19 బేస్బాల్ గేమ్స్ ప్రారంభం.







**ఓబులవారిపల్లి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు పట్టణం నందు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆవరణలో స్టేట్ అండర్ 19 బేస్బాల్ గేమ్స్ శనివారం ప్రారంభించారు

ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగ ఎస్. జి. ఈ .ఏపీ.సెక్రటరి భాను మూర్తి రాజు, ఎం.ఆర్.ఓ . కాలేజీ ప్రిన్సిపల్, ఏ పీ .జి అండ్ బి.సి,డైరెక్టర్ పులెల రమేష్ బాబు, కోడూరు సి ఐ మధుసూదన్ నాయుడు ఎం ఈ ఓ .బాబ్జి, బుడుగుంట పల్లి పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ యొక్క క్రీడల్లో 13 జిల్లాల క్రీడాకారులుపాల్గొననున్నారు ఈ సందర్భంగా భానుమూర్తి రాజు మాట్లాడుతూ నెక్స్ట్ స్టేట్ వాలీబాల్ క్రీడలు ఇక్కడ జరగడానికి సన్నాహాలు జరుగుతున్నట్టు భానుమూర్తి రాజు తెలియజేశారు అలాగే గతంలో టీచర్ పోస్టులు వదిలినప్పుడు అందులో 450 మందికి క్రీడాకారులకి ఉద్యోగాలు లభించినట్లు ఆయన తెలియజేశారు అందుకే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని మంచి ప్రతిభ కనబరచాలని తద్వారా ఉద్యోగాలలో క్రీడాకారులకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు ప్రతి ఒక్కరికి రాకపోకలకు క్రీడామైదానం అనుకూలంగా నివాసం అనుకూలంగా అన్ని విధాల మేము అన్ని ఏర్పాట్లు చేసామని ఆయన అన్నారు , ఈ సమయంలో పులెల రమేష్ మాట్లాడుతూ ఇక్కడ జరిగే ఆటలకు జరగబోయే వాలీబాల్ కు ఏ సహకారం కావాలన్నా శప్ చైర్మన్ రవినాయుడుతో మాట్లాడతామని అవసరమైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి స్టేట్ వాలిబాలకు



కావలసినటువంటి అనుమతిని, కోడూరు ఇన్చార్జి ,ఎమ్మెల్యేల,ద్వారా తీసుకు వస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిడి చంద్రశేఖర్ రాజు వీడి శారద పలువురు పి టి మాస్టర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ పర్యావరణాన్ని కాపాడాలి





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** శనివారంకర్నూలుపట్టణంలోని, కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటుచేసిన స్వచ్చాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి ఓర్వకల్లు మండల కన్వీనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తమ రెడ్డి లు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలిపారు. అపరిశుభ్రత వల్ల వాయు కాలుష్యం మరియు గుండె,రక్త ప్రసరణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. గాలిలోని సూక్ష్మ కణాలు రక్తప్రవాహంలోకి ప్రవేశించి, ఇన్ఫెక్షన్,కుకారణమవుతాయన్నారు. దీనివల్ల గుండెపోటు మరియు స్ట్రోక్ వంటి ప్రమాదాలు పెరుగుతాయి. అలాగే పట్టణంలో పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు, మన ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత స్వర్ణాంధ్ర-స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలందరు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ ను నిరోధించాలనీ, ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలన్నారు. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. విద్యార్థులు కూడా మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా మంచి పనులు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కేంద్రీయ విద్యాలయం ఆవరణలో తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడతానని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తమ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దివస్ గురించి విద్యార్థులతో, అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్ మండల కన్వీనర్ నాగిరెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు శ్రీకాంత్, వీరేంద్ర ,అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ కుమార్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన పత్తికొండ ఎమ్మెల్యే





**పత్తికొండ ప్రతినిధి, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం రోజు దారుణ హత్య గురైన సతీష్ కుమార్ పార్థివదేహానికి శనివారం నాడు పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పత్తికొండ ఒడి లో పుట్టి పెరిగిన ఒక నిజాయితీ గల ఆఫీసర్ ను కోల్పోయింది మన పత్తికొండ . సతీష్ మరణించిన తీరుని ఆ వీడియో చూస్తే తెలుస్తుంది అది ఆత్మహత్య లేక హత్యా అని. ఎలాంటి విచారణ జరగలేదు. కాని శుక్రవారం రోజు వైఎస్ఆర్సిపి వాళ్లే తేల్చి చెప్పారు %హా=జూ% అధికారిక ఫేస్ బుక్ ద్వారా సతీష్ ది ఆత్మహత్య అని. చావును రాజకీయంగా చేయడం మీకే చెల్లు. మరి ఇంతలా దిగజారుడు రాజకీయం. పేదరికంలో పుట్టి కష్టపడి చదివి ఒక మంచి పోలీస్ ఆఫీసర్ గా పేరు తెచ్చుకున్న సతీష్ కుమార్ ను పరకామణి చోరీ కేసులో సి బి సి ఐ డి ముందు తన స్టేట్మెంట్ ఇస్తే వైసిపి పెద్ద నాయకుల పేర్లు బయటికి వస్తాయని విచారణకు వెళ్తున్న సతీష్ కుమార్ ను దారుణంగా హత్య చేశారు. ఒక్కసారి రాష్ట్ర ప్రజలు,పత్తికొండ నియోజకవర్గం ప్రజలు ఆలోచించండి. మనం ఏ పార్టీకి మద్దతిస్తున్నాము నీతి నిజాయితీగల పార్టీ ఏదో ఏ పార్టీ ద్వారా అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఇటు పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందో ఆలోచించండి. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయి వివేకానంద రెడ్డిని గొడ్డలిపోటుతో చంపి గుండెపోటు అని చెప్పిన మాటలు అలాగే పెత్తందారి వ్యవస్థకు ఎదిరెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన పరిటాల రవి ని చంపిన హత్య కేసులో ముద్దాయిలు ఏ విధంగా ఒకరి తర్వాత ఒకరు దారుణ హత్యలకు గురికావడం ఒక్కసారి ప్రజలు గుర్తుకు తెచ్చుకోండి. తిరుమల వెంకటేశ్వర స్వామి పరకామణి హుండీలోని సొమ్ము లోని కోట్ల రూపాయలను వై వి సుబ్బారెడ్డి భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుడు రవి కుమార్ డబ్బులను దొంగలిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏవీఎస్ఓ సతీష్ కుమార్ ను సి బి సి ఐ డి కి విచారణకు వస్తుండగా దారుణంగా హత్య చేసిన వైసిపి నాయకులు ఈ నిందను ప్రభుత్వం పైకి అధికారుల పై నెట్టడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి శవ రాజకీయాలు చేస్తుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. సతీష్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అని అన్నారు.

# నాణ్యమైన,వేగవంతమైన సేవలను ఖాతాదారులకు అందించడమే ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లక్ష్యం

## -నంద్యాల రీజినల్ మేనేజర్ పి.వెంకటరమణ. -బ్యాంకు విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం.





**నంద్యాల బ్యూరో, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ,నంద్యాల ప్రాంతీయ కార్యాలయం నందు బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.వెంకట రమణ ఆద్వర్యం లో బ్యాంక్ విజిలెన్సు వారోత్సవాల ముగింపు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రీజినల్ కార్యాలయం లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నంద్యాల బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరానికి మంచి స్పందన లభించింది.దీనిలో దాదాపు 60 మంది కి పైగా రక్త దానం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పి %చీ% యుగంధర్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు విజిలెన్సు వారోత్సవాలు చేస్తున్నామని ఖాతాదారులకు మరియి సిబ్బందికి బ్యాంకింగ్ రంగం లో మరియు సేవలలో నీతి మరియు పారదర్శకత ని పెంపొందించే దశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని దీనిలో ఖాతాధారులని కూడా భాగస్వామ్యం చేస్తూ రోడ్ షో,మానవ హారాలను,మొక్కలు నాటే కార్యక్రమం,క్విజ్,మొదలైన కార్యక్రమాలని జిల్లా లోని అన్ని బ్రాంచ్ స్థాయిలో నిర్వహించామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ద్వారా మరింత నాణ్యమైన,వేగవంతమైన సేవలను ఖాతాదారులకు అందించే దిశగా బ్యాంక్ ముందు వెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేసారు.బ్యాంక్ డిపోజిట్ పైన అన్నీ ప్రభుత్వ బ్యాంక్ ల కంటే అధిక వడ్డీ ఇస్తుందని మరియు అత్యధిక భద్రత కలదని తెలిపారు.ఫిక్స్డ్ డిపాజిట్ పై 444 రోజులకు గాను సాధారణ ప్రజలకు 7.15% ,అలాగే సీనియర్ సిటిజెన్ లకు అధనముగా 0.5% మరియు మహిళలకు అధనముగా 0.05% వడ్డీ లబిస్తుందని తెలిపారు .అడిషనల్ ఎస్పీ ఎన్ యుగంధర్ బాబు మాట్లాడుతూ బ్యాంకింగ్ సిబ్బంది ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించాలని,ఆన్లైన్ మోసాలపై వాటిని అరికట్టే విధంగా ఖాతాదారులకు అవగాహన కల్పించాలని తెలియజేస్తూ రక్తదానం చేసిన వారిని ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమము లో బ్యాంక్ విజిలెన్సు ఆఫీసర్ సలీం,లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీంద్ర బాబు,మరియు బ్యాం క్ సీనియర్ మేనేజర్ లు ,అమిత్ కుమార్ ,శ్రీమతి స్ఫూర్తి కిరణ్,శ్రీ.సాయి కిరణ్ మరియుప్రాంతీయ కార్యాలయం సిబ్బంది, నంద్యాల పట్టణ మరియు పరిసర ప్రాంత బ్రాంచ్ మేనేజర్ లు ,ఉద్యోగులు మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# శాంతిరామ్‌లో మెదడుకు 'పిన్-హోల్' సర్జరీ.

## కోత, కుట్టు లేకుండానే ప్రాణాపాయం నుంచి రక్షణ.

**అత్యంత సంక్లిష్టమైన 'బ్రెయిన్ అన్యూరిజం' రక్తస్రావానికి ఆధునిక చికిత్స.**
**శాంతిరం డాక్టర్ల నవీన్ కుమార్, శివరాం రెడ్డి పర్యవేక్షణలో అద్భుత విజయం.**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):**శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెదడుకు అత్యధికమైన శాస్త్ర చికిత్స ద్వారా పిన్ హెూల్ సర్జరీ చేసి 63 సంవత్సరాల వ్యక్తికి నిండు ప్రాణాన్ని కాపాడిన శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు,
శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యులు, అత్యంత సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను 'పిన్-హెూల్' పద్ధతిలో, అంటే కోత. కుట్టు, మచ్చ లేకుండా నిర్వహించి, ఒక 63 ఏళ్ల వ్యక్తికి ప్రాణదానం చేశారు,
వివరాల్లోకి వెళితే, 63 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి, 'బ్రెయిన్ అన్యూరిజం' (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగలడం) కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో, ప్రాణాపాయ స్థితిలో శాంతిరామ్ హాస్పిటల్ ఎమర్జెన్సీకి వచ్చారు. ఇలాంటి కేసులలో ప్రతి నిమిషం అమూల్యమైనది. వెంటనే శాంతిరాం హాస్పిటల్ డాక్టర్లు స్పందించిన హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ నవీన్ కుమార్ గోడా, న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివరామరెడ్డి, నేతృత్వంలోని బృందం, పరిస్థితిని సమీక్షించింది.
సాధారణంగా ఇలాంటి సందర్భాలలో, ఓపెన్ బ్రెయిన్ సర్జరీ (పుర్రెను తెరిచి) చేస్తారు, ఇది అత్యంత క్లిష్టమైనది మరియు రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ, శాంతిరామ్ వైద్య బృందం అత్యాధునిక 'ఎండోవాస్క్యులర్ కాయిల్ ఎంబోలైజేషన్' పద్ధతిని ఎంచుకుంది. ఈ విధానంలో, ఎటువంటి కోత లేకుండా, కేవలం తొడ భాగం నుంచి రక్తనాళం ద్వారా ఒక ప్రత్యేకమైన గొట్టాన్ని (కెథెటర్) పంపి, మెదడులోని పగిలిన రక్తనాళం వద్దక చేరుస్తారు. అక్కడ 'ప్లాటినం కాయిల్స్' వేసి, రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చారు. రోగి కొద్ది రోజుల్లోనే పూర్తిగా కోలుకున్నారు,
ప్రజలకు ఉన్నత స్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం యాజమాన్యం ఈ అద్భుత విజయంపై శాంతిరామ్ హాస్పిటల్ డైరెక్టర్ %డ% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మిద్దె రఘురామ్, జనరల్ మేనేజర్ ఫ్రాన్సిస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలలో మాత్రమే లభించే అత్యంత సంక్లిష్టమైన న్యూరో చికిత్సలను, ఇప్పుడు 24/7 శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తేవడం మా ఆశయం. దానికి ఈ విజయవంతమైన సర్జరీయే నిదర్శనం. అత్యుత్తమ వైద్యులు, ఆధునిక సాంకేతిక పరికరాలు మా బలం" అని వారు తెలిపారు,
24/7 న్యూరో ఎమర్జెన్సీ సేవలు: డాక్టర్ నవీన్ కుమార్ గోడా డాక్టర్ నవీన్ కుమార్ గోడా మాట్లాడుతూ, "ఇటువంటి సంక్లిష్టమైన న్యూరో-వాస్క్యులర్ ఎమర్జెన్సీలకు, నిపుణులైన ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, న్యూరో సర్జన్, న్యూరో ఫిజీషియన్ల సమన్వయం చాలా అవసరం. మా హాస్పిటల్‌లో ఈ బృందం 24/7 అందుబాటులో ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. బ్రెయిన్ స్ట్రోక్, అన్యూరిజం వంటి సమస్యలకు, సమయం కోల్పోకుండా మా హాస్పిటల్‌కు వస్తే, అధునాతన చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు" అని భరోసా ఇచ్చారు.

**ప్రజలకోసం: 'బ్రెయిన్ అన్యూరిజం' లక్షణాలను విస్మరించవద్దు!**

మెదడులోని రక్తనాళం ఉబ్బి, అకస్మాత్తుగా పగలడాన్నే 'అన్యూరిజం రక్తస్రావం' అంటారు. ఇది అత్యంత ప్రమాదకరమైనది. ప్రమాద సంకేతాలు:తీవ్రమైన తలనొప్పి జీవితంలో ఎన్నడూ లేనంత భరించలేని, ఆకస్మిక తలనొప్పి ('థండర్‌క్లాప్ హెడేక్' అని కూడా అంటారు)
వాంతులు, వికారం,మెడ బిగుసుకుపోవడం,
కళ్లు మసకబారడం లేదా డబుల్ విజన్,అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం. పై లక్షణాలు దేనిలోనైనా కనిపిస్తే అది బ్రెయిన్ స్ట్రోక్ లేదా అన్యూరిజం కావచ్చు, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే ఇంటర్నేషనల్ న్యూరాలజీ , న్యూరో సర్జరీ మరియు 24/7 క్యాథ ల్యాబ్ సదుపాయాలు ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించడం అత్యవసరం అని తెలిపారు,

# భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు

## వీరుల త్యాగాలు నేటి తరానికి దారిదీపం కావాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన జన్ జాతీయ గౌరవ దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాము గంటందొర, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, బోనంగి పండు పడాల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, గాం మల్లు దొర తదితర గిరిజన నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
1875 నవంబర్ 15న రాంచీ సమీపంలోని ఉలిహట్ గ్రామంలో జన్మించిన భగవాన్ బిర్సా ముండా, బ్రిటిషర్లు అన్యాయంగా విధించిన పన్నుల రద్దు కోసం గిరిజనులను ఏకం చేసి మహెూన్నతమైన పోరాటాన్ని నడిపారని తెలిపారు. కేవలం 25 ఏళ్ల జీవితం గడిపినప్పటికీ ఆయన చేసిన పోరాటం నేడు కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు.
కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు అధికంగా ఉన్న నేపథ్యంలో, ప్రజల అభ్యున్నతికి సమాజంలోని ప్రతిఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న సహాయం చేసినా ప్రజలు ఎంతో పెద్దగా భావించే గుణం ఈ ప్రాంత ప్రజల్లో ఉన్నదని ఆమె అభినందించారు.
సామాజిక విభేదాలు, కక్షలు, వివాదాల నుండి బయటపడాలంటే విద్యే ప్రధాన మార్గమని, చదువుతోనే వ్యక్తి, ప్రాంతం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. యువత చదువుతో ఎదిగి సమాజానికి ఉపయోగకరంగా మారాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి. సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు కైలాష్ నాయక్, యోగేష్ నాయక్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు చంద్రప్ప, ఎరుకల పోరాట సమితి సభ్యులు ఎరుకల రాజు, ఎస్టిఎఫ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ రాము నాయక్, మద్దిలేటి, అడ్వకేట్ బాలస్వామి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కుషాల్ అన్న, సిబ్బంది మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర్నాను విజయవంతం చేయండి

## కరపత్రాలను విడుదల చేసిన ఐ ఎఫ్ టి యు -జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్




**అనంతపురం గుంతకల్, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్)**
గుంతకల్ పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో శనివారం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) ఆధ్వర్యంలో సోమవారం 17 న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించనున్నట్లు
ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితమే కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, హక్కులను మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారి వర్గాలకు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టిందన్నారు. అందులో భాగంగా వాటికి అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడంతో కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరింత దుర్మార్గంగా జీవో నెంబర్ 23 తీసుకొని రావడంతో కార్మికులకు 12 గంటల పని విధానాన్ని, అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 12 గంటల పని ఒత్తిడిని, కార్మికులు వ్యక్తిగత జీవితాన్ని కోల్పోయి అనారోగ్యపాలయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉన్న కాంటాక్ట్ , అవుట్ సోర్సింగ్ కార్మికులకు అరకొర వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశ కార్మికులకు ఎన్నికల హామీలో భాగంగా వేతనాలు పెంచుతామని, ఇప్పటివరకు వారికి వేతనాలు పెంచలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు మినిమం వేజ్ రూ. 26 వేలు ఉన్నా రాష్ట్రంలో ఎక్కడా అమలు కావడం లేదనీ, ఆప్కాస్ ఏజెన్సీని రద్దుపరిచి కాంట్రాక్టర్లకు అప్పజెప్పడాని ఉపసంహరించుకుంటూ ఆప్కాస్ ఏజెన్సీలో ఉన్న కార్మికులను, అవుట్సోర్సింగ్ , కాంటాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఆయన తెలియజేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీక రించకుండా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలిని, 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడపాలని, పై డిమాండ్లన్నింటిని తప్పకుండా అమలు చేసి తీరాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించనున్నామన్నారు. కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు షేక్షావలి, రాందాస్, నారాయణ, భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# రూ.30 లక్షలతో తాగునీటి ట్యాంకు నిర్మాణం


**తాగునీటి ట్యాంక్ కు భూమి పూజ చేసిన పరిటాల సునీత**
**నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నాం**
**స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**





**అనంతపురం రాప్తాడు, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):**
రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నామని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో రూ. 30లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ తాగునీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తరచుగా చేతులు కడుక్కోవాలని, పరిసరాలను, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. పరిశుభ్రతపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత గ్రామంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా పనులు చేస్తున్నట్టు చెప్పారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు, సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నట్టు చెప్పారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో సమస్యలు పట్టించుకోకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రాధాన్యత వారిగా పనులు చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. నేరుగా వారి ఇళ్లవద్దకు వెళ్లి చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## వేణుగోపాలస్వామి ఆలయ నిత్య పూజలకు వస్తువులు విరాళం






**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి దాతలు నిత్య పూజలో ఉపయోగించే ఉపకరణాలను అందించారు. దేవినేని కృష్ణమూర్తి శీలం అంజప్ప కుటుంబ సభ్యులు రూ 13 వేలు విలువ చేయు డమరుకం అదేవిధంగా రూ 5 వేలు విలువ చేయు పంచ పాత్రలను విజయమ్మ ఆలయ ప్రధాన అర్చకుడు వశిష్టాచార్యులకు విరాళంగా అందించారు. శనివారం స్వామివారిని ఉత్పన్న ఏకాదశి సందర్భంగా విశేష అలంకరణ చేశారు ఈ మేరకు భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు కళాశాల తరగతి గదులు ప్రాంగణంలో పరిశుభ్రం చేశారు తర్వాత కళాశాలలో పరిశుభ్రత వ్యక్తిగత సహజ పరిశుభ్రతను ప్రోత్సహించడం పారిశుద్ధ్యన్ని నిర్ధారించడం బహిరంగ మలవిసర్జన పై అవగాహన పర్యావరణ పరిరక్షణ ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించడం గురించి డాక్టర్ పావులూరి మురళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయ ప్రకాష్ ఎన్సిసి కోఆర్డినేటర్ బాలాజీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న కార్తీక దీపారాధన



**నవంబర్ 15,రిపబ్లిక్ న్యూస్ పుంగనూరు :**
పుంగనూరు పట్టణంలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి పుష్కరణిలో ఈనెల 17న కార్తీక మాసం చివరి సోమవారం రాత్రి కార్తీక దీపారాధన నిర్వహిస్తున్నట్లు హిందూజాగరణ సమితి ప్రతినిదులు శనివారం తెలిపారు. 17 ఉదయం నుంచి శివాలయంలో పూజలు చేసి, రాత్రి దీపారాధన వేల మంది పట్టణ వాసులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దీపారాధన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై, జయప్రదం చేయాలని కోరారు.

## వైఎస్సార్‌సిపి కోటిసంతకాల సేకరణలో పుంగనూరు ఫస్ట్



**నవంబర్ 15,రిపబ్లిక్ న్యూస్ పుంగనూరు :**
వైఎస్సార్‌సిపి రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత నియోజకవర్గమైన పుంగనూరులో కోటిసంతకాల సేకరణలో అగ్రస్థానంలో నిలిచింది. శుక్రవారం మాజీ ఎంపి రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషాలు కోటి సంతకాల పత్రాలను పుస్తకాలుగా తయారు చేశారు. రెడ్డెప్ప మాట్లాడుతూ పెద్దిరెడ్డి, ఎంపి మిధున్‌రెడ్డిల సూచనల మేరకు మున్సిపాలిటిలో కోటి సంతకాల కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. మున్సిపాలిటిలో 8600 మంది వద్ద సంతకాలు సేకరించామని, నియోజకవర్గం పూర్తికాగానే అన్నింటిని పెద్దిరెడ్డికి అందజేస్తామన్నారు. వైద్యకళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనిపై వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ పూర్తికావచ్చిందన్నారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, సంతకాల సేకరణ బుక్‌లెట్లను గవర్నర్‌కు అందజేసే కార్యక్రమం పార్టీ ఆధ్వర్యంలో భారీస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందనడానికి వైద్యకళాశాలల ప్రైవేటీకరణే నిదర్శమన్నారు. ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం నేర్పే రోజులు త్వరలో వస్తుందని రెడ్డెప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి కాపు సంఘ కార్యదర్శి కొండవీటి నరేష్, మైనార్టీల నాయకులు అజీజ్, బావాజాన్ తదితరులు పాల్గొన్నారు.

# "అసౌకర్యాలకు నిలయంగా విద్యుత్ కార్యాలయం"

# వార్తకు స్పందన



ఆధునీకరించిన విద్యుత్ కార్యాలయ అతిథి భవనం, ఉద్యానవనం




పెయింటింగ్ వేసిన టౌన్ 1 ఏడి కార్యాలయం



రూ.25 లక్షలతో ఆధునీకరణ చేపట్టనున్న విద్యుత్ ప్రధాన కార్యాలయం




**అనంతపురం, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్)** "అసౌకర్యాలకు నిలయంగా విద్యుత్ కార్యాలయం"అంటూ జూన్ 5న "రిపబ్లిక్" దినపత్రికలో వచ్చిన కథనానికి ఏఈ అప్పారావు స్పందించారు. టౌన్ 1 ఏ డి కార్యాలయం రిపేరి, మెయింటినెన్స్ కింద ఆరు నెలల క్రితం రూ.6.42 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఏఈ తెలిపారు. విద్యుత్ కార్యాలయంలో ఉన్న అతిథి గృహం, ఉద్యానవనం ఆధునీకరణను కాంట్రాక్టర్ వడ్డిపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా అతిథి గృహం పైనున్న 16 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పుతోనున్న ఒక రూమును స్లాబ్ వేసినట్లు ఏఈ తెలిపారు. ఆధునికరణలో భాగంగా పెయింటింగ్, రెనోవేషణ్, గార్డెనింగ్, క్లీనింగ్ తదితర పనులను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

**సిఎండి నిధుల కింద ఆధునికరణ**

విద్యుత్ కార్యాలయం బిల్డింగుకు 10 సంవత్సరాలకు ఒకసారి పెయింటింగ్ చేయవలసి ఉంది. అందులో భాగంగా విద్యుత్ కార్యాలయంలో 150 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కార్యాలయం బిల్డింగ్ కు పెయింటింగ్, టాయిలెట్ రేనోవేషన్, రిపేరి కొరకు సిఎండి నిధుల కింద ఆధునికరణ చేపట్టనున్నారు. టౌన్ 1 ఏడి అధికారులు కార్పోరేట్ ఆఫీస్, తిరుపతికి ఎస్టిమేషన్ పంపినట్లు ఏఈ తెలిపారు.రూ.25 లక్షల రూపాయలకు సిఎండి ఆఫీసులో ప్రాసెస్ లో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసుల మధ్య కోఆర్డినేషన్ పై రివ్యూ మీటింగ్





**నంద్యాల క్రైం, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలోని రామక్రిష్ణ పి.జి కళాశాల సమావేశం హాల్ నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు కర్నూలు, నంద్యాల జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అదికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సి సరళాదేవి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం క్రిమినల్ కేసులలో పోలీస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ల మధ్య కోఆర్డినేషన్ ఎలా ఉండాలి అనే అంశంపై చర్చ జరిగింది. ఒక వ్యక్తి నేరం చేసినప్పుడు సదరు వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, కోర్టులో హాజరుపరచుటకు ముందు పోలీస్ అధికారులు నిర్వహించవలసిన విధివిధానాల గురించి కోర్టు వారు వివరించడం జరిగింది. దర్యాప్తు అధికారి నేరం చేసిన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవడంలో ముఖ్యపాత్ర పోషించాలని కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సి సరళాదేవితోపాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, డోన్ డిఎస్పి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు, మహేశ్వరి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోతీలాల్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు సివి శ్రీనివాసులు, వై.శ్రీహరి, త్రీ ఏడిజే అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద్యాల నాగ రాజశేఖర్ రెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శివప్రసాదరావు, కర్నూలు, నంద్యాల జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, నంద్యాల జిల్లా పోలీసు అదికారులు పాల్గొన్నారు.

## గూడవల్లిలో పరిశుభ్రతపై అవగాహన ం జేసీ ఇలక్కియ పిలుపు

### వ్యక్తిగత-సామాజిక పరిశుభ్రత తోనే ఆరోగ్య ఆంధ్ర సాధ్యం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 15: (రిపబ్లిక్ న్యూస్)** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తేనే ఆరోగ్య ఆంధ్ర లక్ష్యం సాకారం అవుతుందని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గూడవల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను జేసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇలక్కియ, పరిశుభ్రమైన పరిసరాలు ఉన్నప్పుడే ప్రజలు నిజమైన ఆరోగ్యాన్ని అనుభవించగలరని చెప్పారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు పరిశుభ్రత అలవాటు చేయాలంటూ తల్లిదండ్రులకు సూచనలు చేశారు. తడి%-%పొడి చెత్తను వేరు చేసి వ్యర్థ నిర్వహణలో సామాజిక బాధ్యతను ప్రదర్శిస్తున్న మహిళలను జేసీ సర్టిఫికెట్లతో సత్కరించారు. అలాగే గ్రీన్ అంబాసిడర్లనుఅభినందించారు. తదుపరి అంగన్వాడి, వైద్య%-% ఆరోగ్య, స్వయం సహాయక సంఘాల స్టాళ్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో పీ. లావణ్య కుమారి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.సుహాసిని, పంచాయతీ రాజ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**నంద్యాల బ్యూరో, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని పారిశుధ్య చర్యలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొన్నారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ముందుండాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభ్యున్నతికి, అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆమె గుర్తుచేశారు.డీఆర్ఓ రాము నాయక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగింపు, మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి శుభ్రత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తో పాటు జెసి, అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ - రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

### రహదారి ప్రమాదాలు ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా విద్యార్థి దశ నుండే రహదారి ప్రమాదాలపై, ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న సంకల్పంతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం నందు గల న్యూక్లియస్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**పోలీసు వారి ముఖ్య సూచనలు**

**మైనర్లకు వాహనాలు వద్దు:**

18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదు. నిబంధన ఉల్లంఘిస్తే తల్లిదండ్రుల, సంరక్షకులపై చట్టపరమైన చర్యలు తప్పవు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి:లి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యం. ఇది ప్రాణాలను కాపాడే భద్రతా కవచం. వేగం, లోడ్ నియంత్రణ:వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూత్రాన్ని ఎప్పుడూ మరువరాదు. వాహనాల పరిమితికి మించి వస్తువులను ప్రయాణికులను రవాణా చేయరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదు: మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు:

వాహనాలు నడుపు సందర్భంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని తద్వారా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. త్రిబుల్ రైడింగ్ చేయరాదు: మోటర్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు త్రిబుల్ రైడింగ్ చేయడం వలన వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా విద్యార్థులే కాక నంద్యాల జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్, రోడ్డుభద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. జీవితం మీది %-% రక్షణ మీ చేతుల్లోనే! అనే విషయాన్ని ఎల్లప్పుడూ మరవరాదని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.



## చిన్న పిల్లలలో న్యూమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి

### -డి.యం.ఎచ్.ఓ.డా.ఈ బి దేవి




**అనంతపురం వైద్యం, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఇ.బి.దేవి డి యం ఎచ్ ఓ ఆధ్వర్యంలో" ప్రపంచ న్యూమోనియా దినోత్సవం " గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ న్యూమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రపంచ న్యూమోనియా నివారణ అవగాహన కార్యక్రమాన్ని నవంబర్ 12 నుంచి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి లు ఇంటింటా సర్వే జరిపి చిన్నపిల్లల యందు న్యూమోనియా లక్షణాలను గుర్తించి వారికి తగు చికిత్సలు అందించాలన్నారు. అందులో భాగంగా న్యూమోనియా వల్ల ఊపిరి తిత్తులలో కలుగు అనర్థాలను ముఖ్యంగా చిన్న పిల్లలలో మరి ప్రమాద కరంగా ఉంటుదని అందువల్ల చిన్న పిల్లలలో వ్యాధి లక్షణాలును గుర్తించిన వెంటనే దగ్గరిలోని పి ఎచ్ సి లేదా అర్బన్ హెల్త్ సెంటర్స్ వైద్యులను కాని సంప్రదించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు, సూపర్వైజర్లు, పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డిపి ఎం ఓ, గిరిజ మనోహర్ ఏవో, డెమో నాగరాజు, హెచ్ ఇ ఇ ఒ, త్యాగరాజు, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, కిషోర్ కుమార్, ఎన్ హెచ్ ఎం,, డి ఎస్ వి రాజు, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ లు, పాల్గొన్నారు,

## సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార నాణ్యతపై నిరంతర శ్రద్ధ అవసరం**

**వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల వసతి గృహాల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, బిసి సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమనాథ్ కుమార్, గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి, 38 వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలను తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వదిలి వెళ్తారని, అలాంటి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, శుభ్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన 25 వేల మంది విద్యార్థుల్లో 82 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మిగతా 18 శాతం విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డిసెంబర్ 5 నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తవుతుందని... 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం, అపరిశుభ్ర పరిస్థితులు, మౌలిక సదుపాయాల లోపాలను తీవ్రంగా పరిగణిస్తామని, కండక్ట్ రూల్స్ ప్రకారం సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన, ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆమె స్పష్టం చేశారు. స్పెషల్ అధికారుల నివేదికలను పరిశీలిస్తూ, ప్రతి హాస్టల్ సామర్థ్యం, గదుల లభ్యత, భవనం స్థితి, ఆర్ఓ ప్లాంటు, దోమతెరలు, మంచాలు, సిక్ రూమ్, ఆడుకునే స్థలం, ప్రహరీ గోడ, మరుగుదొడ్ల పరిస్థితి, సిబ్బంది లభ్యత వంటి అంశాలపై వివరాలు సేకరించారు.అన్ని హాస్టల్లో తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకు స్వయంగా పర్యవేక్షిస్తానని తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, నాణ్యమైన ఆహారం, విద్యుత్ సదుపాయం, భద్రతా చర్యలు... వీటన్నింటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. అన్ని వసతి గృహాల్లో ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఈ సమయంలో స్పెషల్ ఆఫీసర్లు తనిఖీలు జరపాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అవసరమైనన్ని డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణ మెరుగైతే అక్కడి సామర్థ్యం పెరిగి మరింత మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. సమావేశంలో మండలాల వారీగా స్పెషల్ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



## కథలాపూర్ మండల బిజెపి బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సన్నాహక సమావేశం



**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆదేశాల మేరకు శనివారం కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19,వ తేదీన హుజురాబాద్ లో జరిగే బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా ఇంచార్జ్ ల సమావేశానికి మండలం నుండి అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రాంచంధర్ రావు, చంద్ర శేఖర్ జీ గారు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో నరెడ్ల రవి, గాందారి శ్రీనివాస్, యాటకర్ల అశోక్, బండ అంజయ్య, ఆరే శివ, నారాయణ, సునీల్, ప్రసాద్, కిషోర్, రాజేష్, కమలాకర్, రాజాం, లింగమూర్తి బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లల్లో ఇంకా వేగం పెరగాలి

### ట్యాగ్ చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలి

### కొనుగోళ్ల పర్యవేక్షణ కై పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( రిపబ్లిక్ న్యూస్)** ధాన్యం డబ్బులు చెల్లింపులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు
పాపన్నపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు.ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు... ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యంట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి...ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని తెలిపారు
గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా... ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారుతేమ శాతం వచ్చి కొనుగోలు కి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలన్నారు
అదే విధంగా కొనుగోలు కి సంబందించినరిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలన్నారుధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా..స్పెషల్ ఇన్స్పెక్షన్ టీం ను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ శివాజి గోనేకాపు రెడ్డి సంఘం అధ్యక్షునిగా కుంబాల శ్రీనివాస్ రెడ్డి



**రాయికల్ పట్టణం,నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణము శివాజి గోనేకాపు రెడ్డి సంఘ సర్వ సభ్య సమావేశంలో 2025-2026 సంవత్సర కాలానికి నృతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు కుంబాల శ్రీనివాస్ రెడ్డిప్రధాన కార్యదర్సిగా జిల్లాల పెద్ద మల్లారెడ్డి కోశాధికారిగా కడపటి రాజేంధర్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగాకుర్మ రాజేంధర్ రెడ్డిజిల్లాల గంగారెడ్డిదమ్మ గంగారెడ్డి జిల్లాల రాజరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భంగా నృతన అధ్యక్షుడు మాట్లాడుతు సంఘం అభివృద్దికి సంఘ సభ్యుల సంక్షేమం తో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపినారు

## కథలాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో రేడియం ప్రమాద సూచికల ఏర్పాటు



**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కథలాపూర్ మండలం పోసానిపేట శివారులో ఇటీవల తరచూ ప్రమాదాలు జరుగుతుండడం వల్ల ప్రమాద నివారణ చర్యలలో భాగంగా కథలపూర్ ఎస్సై నవీన్ కుమార్ శనివారం పోసానిపేట మూలమలుపు వద్ద వేగాన్ని తగ్గించుటకై రేడియం స్టిక్కర్లు అతికించబడిన ప్రమాద సూచిక డ్రమ్ములను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా రోడ్డుకు ఇరువైపులా అధికంగా పెరిగిన గడ్డిని తొలగించి ప్రమాద నివారణకై ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( రిపబ్లిక్ న్యూస్ )** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి దాయకం అన్నారు.బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపొతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.

## బీహార్ లో బిజెపి ఘన విజయం పట్ల మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు



**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం బీహార్ లో బీజేపీ విజయం ఢంకా మోగించిన సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణి చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ బీహార్లో బీజేపీకి విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తున్న తరుణంలో బీహార్ ప్రజలు బీజేపీ పార్టీని గెలిపించుకోవడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో భారత్ మొత్తం కాషాయమయం అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, గాందారి శ్రీనివాస్, నరెడ్ల రవి, ఆరే శివ, యాటకర్ల అశోక్, బండ అంజయ్య, నారాయణ, ప్రణీత్, సునీల్, ప్రసాద్, కిషోర్, కమలాకర్, తిరుపతి, రాము, రాజేష్, భూమేష్, సాయిరెడ్డి, జలందర్, నాగేష్ పాల్గొన్నారు.

## రాయికల్ మండల బీసీ ఎస్సి ఎస్టీ జె ఎ సీ అధ్యక్షునిగా ఒడ్డే లింగాపూర్ ఈదుల లక్ష్మణ్ కుమార్



**రాయికల్ పట్టణం,నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాలజిల్లా రాయికల్ మండల బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ కమిటీ జె ఎ సీ అధ్యక్షునిగా ఒడ్డే లింగపూర్ ఈదుల లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ నియమించారు
దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని అందజేశారుఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నవంబర్ 15న బీసీ ఆక్రోశ కామారెడ్డి మహాసభను విజయవంతం చేయాలనీ కోరారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా బీసీలు అందరు కలసికట్టుగా కృషి చేస్తూ ఎస్సి ఎస్టీలు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారుబీసీ ఎస్సి ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ పదవిలో నియమించిన జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ అస్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి కేజీబీవీలో అసిస్టెంట్ కుక్, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మేడిపల్లి ఎంఈవో ఆకుల లక్ష్మినర్సయ్య

**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** మేడిపల్లి మండలంలోని కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టులు 02, నైట్ వాచ్ ఉమెన్ పోస్టు 01, భర్తీకి మహీళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఆకుల లక్ష్మి నర్మయ్య ఒక శనివారం ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు 07,వ తరగతి ఉత్తీర్ణులు, నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు 10,వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 19,వ తేదీ సాయంత్రం 05 గంటల లోగా మేడిపల్లి కేజీబీవి పాఠశాలలో నేరుగా దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 8686607856 ద్వారా సంప్రదించాలని సూచించారు.

## జీరో టిలేజ్ మొక్కజొన్నతో రైతులకు లాభం

### మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ



**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** వరి పొలాలు కోసిన తర్వాత దున్న కుండానే మొక్కజొన్న పంట వేసే విధానం దినదినాభివృద్ధి చెందుతుందని, రైతులు ఈ విధానంతో సమయం వృధా కాకుండా ఆదాయం పెంచుకుంటూ భూమిని, పర్యావరణాన్ని రక్షించడంలో తన పాత్రను పోషిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ తెలిపారు. మేడిపల్లి మండలంలోని రైతులు జీరో టిలేజ్ విధానంలో మొక్కజొన్న పండించిన తోటలను వ్యవసాయ అధికారి షాహిద్ అలీ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాధ, రైతులు గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన






**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అయిలాపూర్ గ్రామంలో శనివారం గంజాయి, మత్తు పదార్థాలతో ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు, యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టే ఉద్దేశ్యంతో కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక యువత, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్ఐ రామచంద్రంలు మాట్లాడుతూ డ్రగ్స్ వ్యక్తి జీవితాన్ని శారీరకంగా, మానసికంగా ఎలా నాశనం చేస్తాయో వివరించారు. ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వినియోగం, కొనుగోలు, అమ్మకం, రవాణా వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు యువతను మంచి అలవాట్ల వైపు మళ్లిస్తూ, నశింపజేసే పదార్థాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులను సమాచారమివ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి వరంగా మారిన బీహార్ విజయం..!



**నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** బీహార్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి భారీ విజయం దక్కించుకుం ది. మొత్తం 243 స్థానాలకు గాను 208 స్థానాల్లో విజయం దక్కించుకుంది. అయితే.. ఈవిజయానికి ఏపీకి మధ్య లింకు ఉందా? అంటే.. ఉందనే అంటున్నారు పరిశీలకులు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీయే కూటమిపై గత కొన్నాళ్లుగా నీలినీడలు కమ్ముకున్నాయి. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీహార్ ఘన విజయం ఆ కూటమికి భారీగా కలిసివచ్చింది. ఏపీ విషయానికి వస్తే.. డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీ దూసుకుపోతోందని సీఎం చంద్రబాబు చెబుతు న్నారు. మంత్రి నారా లోకేష్ మరో అడుగు ముందుకు వేసి.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అంటున్నారు. ఈ క్రమంలో డబుల్ ఇంజన్ సర్కారు ఇప్పుడు బీహార్లోనూ విజయం దక్కించుకోవడంతో ఏపీలో మరింతగా బీజేపీ-టీడీపీ-జనసేనలు పుంజుకునే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. వచ్చే 2029 నాటికి వీరి మధ్య బంధం మరింత పెరుగుతుందన్న అవకాశం కూడా ఉంటుందని చెబుతున్నారు. బీహార్ విజయాన్ని కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం చేయడానికి వీల్లేదు. దేశవ్యాప్తంగా ఎన్డీయే కూటములు ఉన్న ప్రభుత్వాలకు కూడా అన్వయించినప్పుడు.. ఆయా రాష్ట్రాల్లోని కూటమి ప్రభుత్వాలకు ఈ విజయం మరింత ఆక్సిజన్ అందిస్తుందన్నది పరిశీలకులు చెబుతున్నమాట. ముఖ్యంగా తటస్థ ఆలోచనలు ఉ న్న ఏపీలో బీహార్ ఫలితం మరింతగా కూటమి నేతలను ఒక్కటి అయ్యేలా చేస్తుందని కూడా చెబుతున్నా రు. కూటమిగా ఉంటేనే విజయం అని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు బీహార్లోనూ అదే కూటమి విజయం సాకారం అయిన నేపథ్యంలో వచ్చే ఏపీ ఎన్నికల నాటికి కూడా ఎన్డీయే కూటమి ఇదే విధంగా ముందుకు సాగుతుందన్న అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమికి బీహార్ ప్రజలు కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన నేపథ్యంలో ఏపీలో ఆయా పార్టీలు మరింత పుంజుకుంటాయని కూడా చెబుతున్నారు. "ఇప్పటి వరకు ఎలా ఉన్నా.. ఇక నుంచి మాత్రం కూటమి మరింత బలోపేతం అవుతుంది" అని బీజేపీకి చెందిన కీలక నాయకుడు ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం.

## ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను వెంటనే పంపిణీ చేయాలి



**కోరుట్ల, నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** మేడిపల్లి మండలంలో మత్స్యశాఖ కార్మికులకు చెరువులోకి ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లలను సకాలంలో అందించడం లేదని మేడిపల్లి మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేని కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మేడిపల్లి మండలంలో చెరువులో జూలై, ఆగస్టు నెలలో వదలవాల్సిన చేప పిల్లలను నవంబర్ నెల గడుస్తున్న గానీ చెరువులలో వెయ్యలేదని పేర్కొన్నారు. మండలంలో చాలామంది మత్స్య కార్మికులు చెరువులపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెరువులో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని కోరారు. మత్స్య కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువులలో చేప పిల్లలను వదలాల్సిందిగా గంగపుత్ర సంఘం మేడిపల్లి మండలం తరపున ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా ఇంద్రానగర్ పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం






**బషీరాబాద్ నవంబర్ 15 (ప్రజా రిపబ్లిక్)**
ఇంద్రానగర్ ప్రాథమిక పాఠశాల బషీరాబాద్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో సంతోషం గా ఉపాధ్యాయలు గా తోటి విద్యార్థుల కు పాఠ్యంశాలను బోదించారు. పిల్లలు తరగతి గదిలో బోధన చేస్తుంటే ఉపాధ్యాయులు చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహిద్, ,ఉపాధ్యాయురాళ్లు పూజ, భారతమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**రాయికల్ పట్టణం, నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల నాలుగవ అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పిల్లలకు చాచా నెహ్రూ వేషధారణ వేసి నెహ్రూ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు పిల్లలకు సుభాష్ చంద్రబోస్ అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్త లాగా వేషధారణలు వేయించారు బాలల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు అనంతరం పిల్లల కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మామిడి బుజ్జమ్మ మండలోజి సువర్ణ కుంట సుజాత ఎద్దండి అనురాధ అంతడుపుల రమ్య ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ఆశ కార్యకర్త సుమలత మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాణి ఉపాధ్యాయులు కవిత మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు..

## బీహార్ ఎన్నికల్లో ఎన్ డి ఏ పూర్తి మెజారిటీతో గెలిచిన సందర్భంగా రాయికల్ బిజెపి నాయకుల సంబరాలు




**రాయికల్ పట్టణం,నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)**బీహార్ ఎన్నికల్లో ఎన్డీయేకూటమి అఖండ విజయంసాధించిన సందర్భంగా జగిత్యాలజిల్లా రాయికల్ బీజేపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంగడి బజార్ లో బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఆధ్వర్యంలోప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్ బన్న సంజీవ్ ఉపాధ్యక్షులు అల్లే నర్సయ్య, కడార్ల శీను, బీజేపి సీనియర్ నాయకులు మచ్చ నారాయణ బొడగం శ్రీకాంత్ సామల్ల సతీష్, వట్టిమల్ల గంగాధర్, దాసరి రవి, అందె శంకర్ గుడ్ల సాయిరాం, మచ్చ శంకర్, దాసరి సంతోష్, వాసం నర్సయ్య, శ్రీ గద్దె సుమన్, ఐటి సెల్ కన్వీనర్ కట్కం కిషోర్ పాల్గొనడం జరిగింది

## జంతు శాస్త్ర విభాగం ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు జింకల పార్కు సందర్శన




**రాయికల్ పట్టణం,నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)**



ఎస్ఆర్ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల కరీంనగర్ జంతు శాస్త్ర విభాగము ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు జిల్లా కేంద్రంలోని జింకల పార్కును క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు వారి పాఠ్యాంశంలోని వివిధ రకాల పక్షులను జంతువులను విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా గమనించారు ఈ క్షేత్ర పర్యటన గురించి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ క్షేత్ర పర్యటన వలన విద్యార్థులలో విషయ'పరిజ్ఞానం పెరుగును అని తెలిపారుటి జి సి జి టి ఏ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి గారు జీవ వైవిధ్యము గురించి విద్యార్థులలో అవగాహన పెరుగును అని తెలియజేశారు డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ బీట్ ఆఫిసర్ స్వాతి కూడా విద్యార్థులు ఉద్దేశించి డీర్ పార్క్ గురించి అన్ని విషయాలు విపులంగా తెలియజేశారుఈ క్షేత్ర పర్యటనలో జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కిరణ్మయి రవీందర్రావు, డాక్టర్ తోట మహేష్, సమత ప్రీతి సాయి చరణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపాలిటీ కొత్త భవనం నుండి అధికార కార్యకలాపాలు కొనసాగిస్తున్నాం

### -మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్

**రాయికల్ పట్టణం, నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణములో కొత్తగా నిర్మించిన భవనములోకి మర్చి మున్సిపల్ కార్యాలయం ప్రారంబోత్సవము మునిసిపల్ కమిస్ నర్ మనోహర్ గౌడ్ పూజలు చేసి అధికార కార్యకలాపాలు ప్రారంభించారు గతములో గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు మున్సిపల్ కార్యాలయాన్ని ఇక్కడి నుండి కార్యకలాపాలు ప్రారంభించారు

ఆ గ్రామపంచాయతీని కూల్చి వేసి అదే స్థలములో కొత్తగా మునిసిపల్ భవనాన్ని నిర్పించారు ఒక కోటి 20 లక్షలతో జనవరిలో మాజీ మునిసిప చైర్మన్ మొర హన్మండ్లుఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్తొ ప్రారంభించిన భవనం పూర్తి పనులు కాకుండానే అద్దె భవనము జగిత్యాల రోడ్ నుండీ కార్యకలాపాలు కోనసాగించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కూడా మాట్లాడుతూ వాస్తవంగా అద్దె భవనం గ్రామ చివరలో ఉన్నావారికి దూరం అయిన మాట వాస్తవమేనని ఇప్పటినుండి గ్రామ మధ్యలో ఉన్న మున్సిపల్టి కార్యాలయానికి రావచ్చునని ఆయన అన్నారు

ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాజీ ఉపాధ్యక్షురాలు గంద్ర రమాదేవి మాజీ సర్పంచులు మచ్చ నారాయణ తూరగా



రాజిరెడ్డిఎద్ద%శీ%డి భూమరెడ్డి మాజీ కౌన్సిలర్లు తురగా శ్రీధర్ రెడ్డి సాయికుమార్ మేకల కాంతారావు సామల్లా సత్యనారాయణ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు సోయల్ మోబిన్ సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్ పడిగల రవీందర్ రెడ్డి రాయికల్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు మేకల రమేష్ మహిపాల్ రెడ్డి జగిత్యాల కాంగ్రెస్ సోషల్ మీడియా




కోఆర్డినేటర్ బొద్దుల శివకుమార్ బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులుఎలిగేటి అనిల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కురుమా మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్ అన్న సంజీవ్ ఉపాధ్యక్షులు ఎల్లాగౌడ్ అల్లె నర్సయ్య సామల్లా సతీష్ బోడుగం శ్రీకాంత్ దాసరి రవి అందే శంకర్ బుర్లాగోపి శ్రీగద్దె సుమన్ మచ్చ శంకర్ మచ్చ గంగరాజ%శీ% వాసం నరసయ్య కాయితి గంగాధర్ లచ్చన్న తాటిపాముల రాజశేఖర్ ఐటీ సెల్ కన్వీనర్ కటకం కిషోర్ రాయికల్ ప్రముఖ ఎ1 కాంట్రాక్టర్ గంద్ర అచ్యుత్ రావు కార్యాలయ సిబ్బంది హరీష్ కుంట శ్రీనివాస్ సతీష్ ఎలక్ట్రిషన్ రాజేందర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ షంషీర్ మరియు మెప్మా సిబ్బంది మాజీ కౌన్సిలర్స్ ప్రజలు పాల్గొన్నరు

## రాయికల్లో బిర్సా ముండా జయంతి సాక్షిగా సమస్యలను పరిష్కరించాలి

### -జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ కమిటీ మెంబర్ కురుసంగా వేణు

**రాయికల్ పట్టణం,నవంబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)**
భగవాన్ బీర్సా ముండా జయంతి ఉత్సవాల లోని ఆదివాసి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా జగిత్యాల జిల్లా ఆదివాసి టివి టిజి తోటిలకు చెందిన వనరులు ప్రత్యేకంగా ప్రణాళిక బద్ధంగా సర్వే నిర్వహించి పూర్తి 100% అభివృద్ధికై ఆదివాసి తోటి జాతి మాత్రమే ఈ పివిటిసి నిధులు వినియోగించాలని కురుసంగా వేణు అన్నారు గతంలో కూడా ఘనంగా నిర్వహించిన జయంతి సాక్షిగా అప్రూవల్ అయిన పివిటిజ నిధులను దారి మళ్ళించారని ఈ సందర్భంగా వాపోయారు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికిని ఫలితం శూన్యమని ఇకనైనా ఆదివాసీలను గుర్తించి ఆదివాసి తోటి మరియు

ఈ ప్రాంతంలో నివసించే నాయకపోడు గోండు ఆందుల సమస్యలను ప్రత్యేక ప్రణాళిక ద్వారా శాస్త్రీయ సర్వే జరిపి సంకల్పంతో అధికారులు పనిచేసే మా జాతీ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు

వారు మాట్లాడుతూ ఎస్టి ఎస్సి మంత్రివర్యులు మాకు ఉండడం అదృష్టం అని అదృష్టమని వద్దూరు లక్ష్మణ్ కుమార్

ఈమధ్య ఒక దళిత విద్యార్థి నిండు ప్రాణాన్ని నిలబెట్టిన ఘనత వారిదని వారి చొరవ మాయొక్క పోరాటాల ఫలితం ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి ఉద్యమ



పంత కూడా ఇందులో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం నాయకకొడు కులానికి ఖచ్చితమైన శాశ్వత గుర్తింపు జీవో నెంబర్ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లాలోని ఆదివాసి సమస్యలను పూర్తిగా మంత్రి ప్రత్యేక శ్రద్ధతో ఇట్టి సమస్యలు ఉండకుండా పరిష్కరించాలని ఆదివాసి తోటి జాతి కుటుంబాలకు పూర్తి 100% అభివృద్ధి కార్యక్రమం పి వి డి జి నిధుల ద్వారా ప్రత్యేక డ్రైవ్ ప్రోగ్రామ్ చేపట్టాలని మరియు విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్లు విడుదల చేయించాలని అంతేకాకుండా మినీ ఐటిడిఏ కృషికి జగిత్యాల జిల్లా పోలీసులు కాళీ చేసిన మా ఎస్టీ హాస్టల్ తిరిగి హాస్టల్ విద్యార్థులకు గిరిజన బాలురకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్పందించి పనిచేయాలని ఈ సందర్భంగా వద్లూరు లక్ష్మణ్ కుమార్ మంత్రివర్యులకు ఆదివాసి తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా కురిసెంగ వేణు ప్రత్యేక ప్రధాన అభినందనలు తెలియజేస్తూ గిరిజన సంక్షేమ శాఖలోని సిబ్బందిని కేటాయించినందుకు ఇట్టి ధన్యవాదాలు తెలియజేస్తూనే పూర్తిస్థాయి అధికారిక కార్యాలయాన్ని కూడా అప్పగించాలని ఈ సందర్భంగా అన్నారు ఇట్టి కార్యక్రమంలో తోటి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురుసెంగ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మైనర్ డ్రైవింగ్‌పై కర్నూలులో ప్రత్యేక డ్రైవ్

### తల్లిదండ్రులపైనా చర్యలు మొదటిసారి కౌన్సెలింగ్ రెండోసారి జరిమానా





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.రాజ్ విహార్ సెంటర్‌లో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో పలువురు మైనర్లు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని, వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించినట్టు సీఐ తెలిపారు.
మైనర్లు పట్టుబడిన వెంటనే వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామని, మార్పు రాకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని వెల్లడించారు. అనంతరం మైనర్ల చేత "లైసెన్స్ లేకుండా వాహనం నడపమం" అని ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా మైనర్లకు ట్రాఫిక్ నిబంధనలపై వీడియోలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లు కూడా చూపించారు.
మొదటిసారి కౌన్సెలింగ్‌తో విడిచిపెడతామని, రెండోసారి పట్టుబడితే జరిమానాలు విధించనున్నట్టు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు.
వాహనదారులు, తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కోడుమూరులో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆకస్మిక తనిఖీ

### ఎస్సీ హాస్టల్-బాలికల పాఠశాలలో ఏర్పాట్లపై సమీక్ష. లోటుపాట్ల పరిష్కారానికి ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 15)**
కోడుమూరు టౌన్‌లోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌ను కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా సమీపంలోని బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని స్థానిక హెడ్‌మాస్టర్ ఆయన దృష్టికి తీసుకురావడంతో, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తర్వాత సమీపంలోని %బాజ% హాస్టల్‌ను సందర్శించిన ఆయన, విద్యార్థుల వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, శుభ్రతా పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, పాఠశాల హాజరు వంటి అంశాలను వివరంగా సమీక్షించారు. అక్కడి సిబ్బందితో



ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు అధ్యయనం చేశారు. హాస్టల్‌లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. విద్యార్థుల విద్యా సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కోడుమూరు ప్రాంతంలోని ప్రభుత్వ హాస్టళ్లలో మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఇటీవల ఇద్దరు విద్యార్థులపై జరిగిన దాడి ఘటన పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దస్తగిరి, ఇటువంటి సంఘటనలు మళ్లీ




జరగకుండా హాస్టల్ సిబ్బంది కావాల్సిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# ఆధారాలు లేని ఆరోపణలు మానుకోవడం మంచిది : కళ్యాణ్ భరత్




**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధారాలు లేని ఆరోపణలు మానుకోవడం మంచిదని రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా అటవీ భూములను పెదిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆక్రమించారని అసత్య ఆరోపణలు చేయటం మంచిది కాదన్నారు గతంలోనూ పవన్ కళ్యాణ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎర్రచందనం తరలిస్తున్నారని చౌకబారు ఆరోపణలు చేశారన్నారు అయితే ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నిరూపించమని సవాల్ చేస్తే అప్పట్లో పారిపోయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళంపేట భూములను 2001లో కొనుగోలు చేశారని అవి న్యాయబద్ధంగా వారు కొనుగోలు చేసినవేనని సాక్షాత్తు పిసిసిఎఫ్ చలపతిరావు మీడియా సమావేశంలో తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ భూములకు సంబంధించిన రికార్డులు సైతం ఆన్లైన్లో ఉన్నాయని అనుమానం ఉన్నవారు చూసుకోవచ్చు అని అన్నారు వైఎస్ఆర్సిపి చేస్తున్న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయకూడదని ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు ఇదే తరుణంలో సుగాలి ప్రీతి కేసు రెఫరండంగా చేసుకొని పవన్ కళ్యాణ్ ఎన్నికలకు వెళ్లారని అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కాలం కావాల్సినప్పటికీ ఆ కేసు విషయం ఏమి చేశారని ప్రశ్నించారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొలకలచెరువులో కల్తీ మద్యం జరుగుతుంటే ఎందుకు నోరు మెదపలేదని అన్నారు హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆవు మాంసాన్ని విక్రయిస్తున్న వారి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు ఇదే నేపథ్యంలో నాడు పవన్ కళ్యాణ్ ఆంధ్ర భావన ఎలాగో లేదు కనీసం కులభావంతో అయినా నన్ను గెలిపించండి అని కాపులను కోరారని మరి అధికారంలోకి వచ్చాక కాపులకు ఎంత మాత్రం న్యాయం చేశారు తెలపాలని అన్నారు .అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆధారాలు లేని ఆరోపణలు చేయటం కన్నా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాల మీద దృష్టి పెడితే బాగుంటాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర, విద్యార్థి నాయకుడు మల్లికార్జున ,చంద్ర ,సనావుల్లా భావజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( రిపబ్లిక్ న్యూస్ )**

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ

భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్పూర్తి దాయకం అన్నారు. బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులు రక్తం తాగేస్తున్నారు

**- ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు వ్యాపారం**

**- పరీక్షల పేరుతో దోపిడి**

**- మెడికల్‌షాపుల్లో లూటి**

**-మాఫియాను నియంత్రించాలని దళిత సంఘాల ధర్నా**



**రిపబ్లిక్ న్యూస్ పుంగనూరు :**

ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు, మెడికల్‌షాపుల్లో పేదలను లూటి చేస్తు, వారి రక్తం తాగేస్తున్నారని, ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారని, వీటిని నియంత్రించాలంటు దళిత సంఘాలు శనివారం ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దళిత నేతలు నరసింహులు, వెంకటరమణ, చినరాయుడు, రాజా ల ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో, ల్యాబ్‌ల్లో పరీక్షల పేరుతో దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. అలాగే మెడికల్‌షాపుల్లో నాణ్యతలేని మందులు పంపిణీ చేస్తూ, అధిక ధరలకు విక్రయించి, దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రుల్లో చికిత్సలు నిర్వహించకుండ ప్రైవేటు నర్సింగ్‌హ్గమ్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం కోసం వెళ్లితే డబ్బులు ఇవ్వకపోతే రోగులను చంపేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన జిల్లా అధికారులు ఈ విషయాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కుమార్‌రెడ్డి, మణి, రవన్న, పాపన్న, దివాకర్, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# సేవా గుణం కలిగిన వ్యక్తి జోగిపేట పట్టణ ఎస్సై పాండు




**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 15( రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ నియోజకవర్గ కేంద్రంలో జోగిపేట పట్టణం ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న పాండు తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేస్తూ మహానీయుల ఆదర్శ స్పూర్తిదాయకం వాళ్లు చేసినటువంటి త్యాగాల స్పూర్తితో స్థానికంగా ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ ఆవరణలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జోగుపేట పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల యువకులను ఆకర్షించే విధంగా ఆయన యొక్క విధి నిర్వహణలో ఎలాంటి ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా స్నేహ సంబంధం గా పలకరిస్తూ మంచి మనసున్న అధికారిగా ప్రజల మన్ననలు పొంది విధి నిర్వహణలో టైం తో సంబంధం లేకుండా ఎప్పుడు ఫిర్యాదులు వచ్చిన అతను అందుబాటులో లేకున్నా సిబ్బందితో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జోగిపేట పట్టణంలో ఈ మధ్యకాలంలో దొంగల బీభత్సం చైన్ స్నాచింగ్ గొడవల విషయంలో ఎలాంటి కేసులు అయినా తన దృష్టికి వచ్చిన వెంటనే వచ్చినటువంటి ఫిర్యాదు పరిష్కరించేంతవరకు పట్టు విడవని అధికారిగా సమస్యలు పరిష్కరించడంలో ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అధికారిగా ఇలాంటి అధికారిలాగా అన్ని స్థానాలలో ఉన్నటువంటి అధికారులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరవుతూ నీతి నిజాయితీపరుడుగా అందరి మన్నలు పొందే విధంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

# జగ్గయ్యపేట పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలన



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తం గా ప్రజా సేవా సంస్థల పనితీరు మెరుగుదలకు ప్రతీ నియోజక వర్గ శాసనసభ్యులు నిర్దిష్ట కాలక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు ఇతర విభాగాలను పర్యవేక్షించాల్సిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నవంబర్ 15న జగ్గయ్యపేట పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ప్రత్యక్షంగా పరామర్శించగా, వారి ఆరోగ్య స్థితి, అందుతున్న వైద్యసేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు, పరిపాలనాధికారు లతో సమావేశమై ప్రస్తుత వనరులు, మౌలిక సదుపాయాలు, పరికరాల లభ్యత, సిబ్బంది అవసరాలపై సమగ్ర నివేదికను కోరారు.

ప్రజలకు నాణ్యమైన, వేగవంత మైన వైద్యసేవలు అందించడం లో లోటు ఉండరూడని.

అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకం, మరమ్మతులు మరియు సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహాయాన్ని అందించనున్నది. ఆసుపత్రి పరిశుభ్రత, ఔషధాల అందుబాటు, అత్యవసర విభాగ నిర్వహణ, రద్దీ నియంత్రణ అంశాలను వ్యక్తిగతంగా పర్యవేక్షించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని, నియోజకవర్గ ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృతనిశ్చయంతో పనిచేయ నున్నారని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు :

హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు: గుడిసె నాగేశ్వరరావువత్సవాయి మండల తెలుగుదేశం పార్టీఉపాధ్యక్షులు: ఆదిమల్ల రమేష్, నున్న సాయి ఆసుపత్రి సిబ్బంది తదితరులు

# ఎట్టకేలకు గంగమ్మ దేవస్థానం పనులకు అనుమతులిచ్చిన జిల్లా కలెక్టర్



**చౌడెపల్లి ప్రతినిధి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్**

మండలం లోని గడ్డంవారిపల్లి లో గత కొన్ని సంవత్సరాల నుండి బోయకొండ గంగమ్మ ఆలయం నిర్మాణం విషయంలో ఒకే గ్రామంలో ఒకే కులానికి చెందినవారు రెండు వర్గాలుగా ఏర్పడి,రెండు ఆలయాలు నిర్మాణం చేసుకొని,గొడవలు చేసుకొని, ఇరు వర్గాలు ఒకరిపైన ఒకరు కేసులు నమోదుచేసుకున్న సంఘటనల నేపత్యంలో ఈ మద్య పోలీసులు, రెవిన్యూ సిబ్బంది సంయుక్తంగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు గ్రామంలో ఇరువర్గాలను సదరు ఆలయ సమీపంలో విచారణ చేశారు. సదరు విచారణ లో ఎవరి ఆలయం వారు నిర్మించుకొనుటకు ఇరువర్గాలు పరస్పర అంగీకారం తెలపడంతో ఎవరిగుడి వారు నిర్మాణం చేసుకుంటామని తెలియజేయడంతో శనివారం తోటి గిరిబాబు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ ఆలయనిర్మాణం చేసుకొనుటకు అనుమతి కోరగా,ఎలాంటి అభ్యంతరం లేదని,కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# ప్రారంభించిన వాటినే.. ఎమ్మెల్యే మళ్ళీ ప్రారంభిస్తూ.. ప్రజలను మభ్యపెడుతున్నారు

**డంప్ యార్డులో ఏ బీసీ సెంటర్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించిన వారు ఎక్కడ**

**రాష్ట్రమంతా ఒక్కో కుక్కకు 1500 అందిస్తే, అనంతలో 1650 -మేయర్ వసీం**




**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురంలో వింత వ్యవహారానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెర లేపినట్లు నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థ పాలకవర్గం నేతృత్వంలో నిర్వహించి ప్రారంభించిన వాటినే ఈయన మళ్లీమళ్లీ ప్రారంభిస్తూ కొత్త శకానికి తెర లేపారన్నారు. ఇందులో భాగంగా శనివారం డంప్ యార్డ్ లో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించి తన పాత వ్యవహారాన్ని పునః ప్రారంభించారన్నారు. గతంలో డంప్ యార్డ్ కేంద్రంగా ఏబీసీ కేంద్రాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించిన వారు ప్రస్తుతం ఎక్కడికి వెళ్లారంటూ మేయర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయన వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. గత జనవరి 2024 సంవత్సరంలో సంతుల జీవ కళ్యాణ్ ఏజెన్సీ ద్వారా ఏబీసీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఎమ్మెల్యే వాలంటీర్ ఆర్గనైజేషన్స్ పై అనేక విమర్శలు ఆరోపణలు చేశారు. అదేవిధంగా గతంలో ఉన్న ఏబీసీ కేంద్రానికి కనీసం పిఆర్సి లేదని డంపు యార్డులో దానిని ఏర్పాటు చేశారని అనేక విమర్శలు చేసి వాటిని ఆపివేయడం జరిగింది. ఇప్పుడు అదే కేంద్రంలో మరోసారి ఏర్పాటు చేయడంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ హయాంలో ఏర్పాటు చేసిన బిల్డింగ్ స్ట్రక్చర్ ఆపరేషన్ థియేటర్ బాగుందని కితాబు ఇచ్చారు. జిల్లాలోని వివిధ మునిసిపాలిటీలకు చెందిన వారు నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటుచేసిన ఏబీసీ కేంద్రం డాగ్ స్టెరిలైజేషన్ వ్యాక్సినేషన్ జిల్లా కలెక్టర్ కోరారు. ఏబీసీ పై విమర్శలు చేసి దీనిని బాగుందని చెప్పడం ఏమిటని దీనికి ప్రత్యేకంగా రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని పరిశీలించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై విమర్శలు చేయడం బురద చల్లే విధానాన్ని ఆయన మానుకోలేదన్నారు. రికార్డులు లేకుండా 60 లక్షలు కాజేసారని విమర్శలు చేయడం తగదన్నారు. ఆయన లెక్క ప్రకారం 4700 కుక్కలకు ఒక్కో కుక్క చొప్పున 1500 ప్రకారం రూ.70 లక్షల 50 వేలు అవుతున్నాయి. కానీ ఆయన 60 లక్షలు మాత్రమే అని చెప్పారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఐఏఎస్ కమిషనర్ గా ఉండి పూర్తి స్థాయిలో వాటిని పరిశీలించిన అనంతరం బిల్లులను చేయడం జరిగిందన్నారు. వాటికి సంబంధించి ఏజెన్సీకి రెండు బిల్లులను అందించడం జరిగింది. ఒకటి రూ.10 లక్షల 65వేలు కాగా మరొకటి రూ.14 లక్షల 64 వేలు అందించామన్నారు. బాధ్యత కలిగిన ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడడం వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే అవుతుందని, వాస్తవాలను తెలుసుకొని మాట్లాడండి అని హితవు పలికారు. 18 నెలల కాలంలో ఆపేసిన కుక్కల సమస్య తీవ్రతరం అవడంతో కార్పొరేటర్లు నగర మేయర్ కౌన్సిల్ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి కమిషనర్ దృష్టికి సిడిఎంఏ దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో మరో ఏజెన్సీకి ఈ వ్యవహారాన్ని కట్టబెట్టారన్నారు. ఇందులో భాగంగా స్నేహ అనిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి కొత్తగా నియమించడం జరిగిందని, కానీ ఇందులో రాష్ట్రం మొత్తం ఒక్కో కుక్కకు 1500 ప్రకారం స్టెరిలైజేషన్ కు అందిస్తుంటే కేవలం అనంతపురం నగరపాలక సంస్థలో మాత్రమే 1650 రూపాయల చొప్పున కేటాయించడం ఏ లెక్కల ప్రకారం ఇస్తున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో ఎవరి భాగస్వామ్యంతో ఇలా రేట్లు పెంచి అందిస్తు న్నారంటూ ప్రశ్నించారు. గతంలో ఏబీసీ సెంటర్లోని స్ట్రక్చర్ రూమ్ లో కేటాయిస్తే వాటికి సంబంధించి స్ట్రెచ్చర్, ట్రాలీ ఆటో క్లేవ్ మిషన్, ఫ్రీజర్, వేయింగ్ మిషన్ వంటి పరికరాలను ఇప్పుడు ఏజెన్సీకి అన్ని నగర పాలక సంస్థ వారు అందించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ ఏజెన్సీ పై ఎందుకు అంత ప్రేమ అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. గత ఏజెన్సీలో మొత్తం వారే తెచ్చుకోగా ప్రస్తుతం ఉన్న ఏజెన్సీకి అన్ని నగరపాలక సంస్థ సమకూర్చడం పై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. గతంలో సోషల్ మీడియా వేదికగా రాజకీయంగా సరిపోని వారు సంబంధిత ఏజెన్సీకి పిఆర్సి లేదని ఆపేశారనీ, ప్రస్తుతం ఉన్న స్నేహ అనిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి ఎలాంటి పిఆర్సి లేదని వివిధ రకాలైన సర్టిఫికెట్లు కూడా లేవని విమర్శలు ఉన్నాయన్నారు. ఇప్పుడు గతంలో ప్రశ్నించిన వివిధ సోషల్ మీడియా వేదికలు యూట్యూబర్లు వీటి పై ప్రశ్నిస్తారా..... వారి నోరు మూగ పోయిందా అంటూ నగర మేయర్ ధ్వజమెత్తారు. యూట్యూబర్లు, సోషల్ మీడియా వేదికలలో ఉండేవారు కేవలం తమ టిఆర్పిని పెంచుకునేందుకు వీవర్స్ పెంచుకునే దిశగా ఆనాడు ప్రయత్నాలు చేశారన్నారు. ప్రస్తుతం దీనిపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇప్పుడైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని కనీస అవగాహన లేకుండా మాట్లాడడం పూర్తిగా మానేయాలని ఆయన హితవు పలికారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహారా శైలిని పూర్తిగా మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం నగర అధ్యక్షుడు కోనా రాజారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకే కుల్లాయి స్వామి, రియాజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ ద్వారానే సత్వర న్యాయం...

## సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు.







**మెట్టుపల్లి అక్టోబర్ 18, రిపబ్లిక్ న్యూస్:-**

పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘ కాలికాంగ కేసుల్ని కొట్లాడకుండా, రాజీ చేసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. రాజీ కోసం కక్షిదారుల్లో క్రమంగా వస్తున్న మార్పు అభినందనీయం అన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 99 కేసులు పరిష్కారం చేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్ కుమార్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 6నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం..

**డంపింగ్ యార్డు వద్ద ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం -అక్రమాలకు తావులేకుండా ప్రతి కుక్క వివరాలు కంప్యూటర్లో నిక్షిప్తం**

**గతంలో కుక్కల ఆపరేషన్ పేరుతో 60లక్షలు కాజేయాలని చూశారన్న ఎమ్మెల్యే -కుక్కలు, పశువుల బెడద లేకుండా చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):** వచ్చే ఆరు నెలల్లో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ డంపింగ్ యార్డ్ వద్ద అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ) ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామితో పాటు మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏబీసీ సెంటర్ లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఆపరేషన్లు ఎలా నిర్వహిస్తారు, కుక్కలకు అందించే ఆహారం వంటి వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుక్కలకు ఆపరేషన్ పేరుతో 60 లక్షల కాజేయాలని చూసారన్నారు. 4700 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లుగా కేవలం రికార్డుల్లో మాత్రమే చూపారన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కుక్కలకు ఆపరేషన్లు చేసింది లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బిల్లులు ఆపమన్నారు. కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా హర్యానాకు సంబంధించిన ఏజెన్సీకి ఈ బాధ్యతల అప్పజెప్పినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఈ ఏబిసి సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతి డివిజన్లో కుక్కలను 100% పట్టుకొని ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో లాగా అక్రమాలకు తావు ఉండదన్నారు. ఒక కుక్కని పట్టుకున్న తర్వాత ఎక్కడ పట్టుకున్నారు, ఎవరు పట్టుకున్నారు, ఏ సమయంలో పట్టుకున్నారు, ఆపరేషన్ ఎవరు చేశారు, ఆపరేషన్ తర్వాత అందించిన ఆహారం ఇలాంటి అనేక అంశాలు కంప్యూటర్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. కుక్కకు ఆపరేషన్ తర్వాత చెవికి ఒక ట్యాగ్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నగరంలో మొత్తం 6వేల వరకు కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటన్నింటికీ ఆరు నెలల లోపు ఆపరేషన్లు చేస్తామన్నారు. నగరంలో ఆవులు, కుక్కల సమస్య లేకుండా చూస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన సర్వే నగరంలో 4979 కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య ఇంకా పెరిగి ఉండొచ్చున్నారు. ఇప్పుడు తాజాగా అన్ని నిబంధనల ప్రకారం ఏబిసి సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజన్ నుంచి ప్రారంభించి మొత్తం 50 డివిజన్లలో 100% పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన తర్వాత జిల్లాలోని మిగిలిన మున్సిపాలిటీలకు సంబంధించిన కుక్కలకు కూడా ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డాక్టర్ హరి, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్, శోభ, అయేషా, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమగ్ర కులగణన జరపాలి

**జిల్లా అధ్యక్షుడు విబి భాస్కర్ బాబు డిమాండ్**



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు విబి భాస్కర్ బాబు తెలియజేశారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విబి భాస్కర్ బాబు మాట్లాడుతూ చట్టబద్ధత ప్రకారమే రిజర్వేషన్లు అమలవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇదే అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు "బీసీ జనగణన- వర్గీకరణలు జరపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమేనంటూ" హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందేనన్నారు. అందులో భాగంగా హైకోర్టు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,పంచాయతీరాజ్- పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్-జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం"పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా"వేసిందన్నారు. తమ న్యాయవాది సత్యప్రసాద్"ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణనలో బీసీల కుల గణనను చేయకపోవడంతో, వేలాది పదవులను బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీంకోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు. ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్డ్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. అందులో భాగంగా బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియుటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున,మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు.రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నందున, కేంద్రంతో సంప్రదించి సదరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి,బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు అమలు జరిపి సామాజిక న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి,జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, జిల్లా బిసి విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, యువజన నాయకుడు గౌతమ్, కోటి రామాంజి, శివ ప్రసాద్ ఆచారి, శంకర్ గౌడ్, శోభనాచారి,మల్లికార్జున్ గౌడ్, జయా చారి, చిట్టేకార శీను, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ సతీష్ కుమార్ హత్యపై సీబీఐ విచారణ జరపాలి

## : శాలివాహన సంఘం నేతలు





**కర్నూలు, నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-** సీఐ సతీష్ కుమార్ మృతి హత్యేనని, దానిని అనుమానాస్పద మరణంగా చూపించే ప్రయత్నాలు ప్రజలను మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయని శాలివాహన సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. పుల్లయ్య, జిల్లా నాయకులు కె. సోమేషు, గూడెంపాడు శ్రీనివాసులు, కేసి నాగన్న, మధు, నాగేశ్వరరావు, బజారప్ప, లక్ష్మన్న తదితరులు శనివారం సంఘం కార్యాలయంలో మాట్లాడారు. సీఐ సతీష్ ఒక పోలీస్ అధికారి, సాధారణ పౌరుడు కాదని, ఇలా ఒక ఉన్నతాధికారిని కూడా రక్షించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడం రాష్ట్ర పోలీసుల్లో కూడా అభద్రతా భావాన్ని పెంచుతోందని వారు పేర్కొన్నారు. ఒక కేసులో సాక్షిగా ఉన్న సతీష్‌కు తగిన భద్రత కల్పించకుండా నిర్లక్ష్యం చూపడం హత్యకు దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సతీష్ కుమార్ హత్య కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని, అసలు నిందితులను బయటకు తీయడమే కాకుండా కఠినమైన శిక్షలు విధించాలనే వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని శాలివాహన సంఘాలు, బీసీ సంఘాల నేతలు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. సీబీఐ విచారణ తప్ప ఈ కేసులో న్యాయం సాధ్యం కాదని, దర్యాప్తును కేంద్ర ప్రభుత్వానికి అప్పగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా శాలివాహన సోదర సోదరీమణులతో పాటు బీసీ కుల సంఘాలు, ప్రజాసంఘాలను కలుపుకొని మహా ఉద్యమం చేపట్టే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. సతీష్ కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం....

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**



**మెట్టుపల్లి:- నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-**
కోరుట్ల నియోజకవర్గంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి మండలం చెవులమధి గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరై ఈరోజు గృహప్రవేశం చేసిన రాచర్ల చందన శ్రీనివాసుల గృహప్రవేశంకార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని వారే ఉండకూడదు అర్హులందరికీ ఇంటి నిర్మాణం చేపట్టాలనేది రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఏ ఒక్కరు కూడా ఇల్లు లేదు అని బాధపడకూడదని ప్రభుత్వం ఇల్లు లేని వారందరికీ కూడా ఇల్లు మంజూరు చేస్తున్నది అని అన్నారు ఈ కార్యక్రమం తో పాటు ఇదే గ్రామంలో తాతమ్మ గుడి ని కూడా కృష్ణారావు దర్శించారుఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం స్థానిక మాజీ సర్పంచ్ లింగారెడ్డి రేగుంట రాజు పెల్మ హరీష్ తీగల రవీందర్ రెడ్డి శంకర్ నాగలి గంగారం గుజ్జరి రాజమణి కనక గంగారం నాగలి దశరథ్ టెక్కెర్ల లక్ష్మీరాజం తాతమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్..





**మెట్ పల్లి నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-**మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 40,04,640/- నలపై లక్షల నాలుగు వేల ఆరు వందల నలపై రూపాయల విలువగల 40 కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులతో పాటు.మల్లాపూర్ మండలనికి చెందిన 398,000/- మూడు లక్షల తొంబై ఎనిమిది వేళ రూపాయల విలువ గల 20 సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, వారితో పాటు లబ్ధిదారులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్





**మెట్టుపల్లి:- నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-**మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో %×ఖూ% వారి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడలని ప్రభుత్వ మరియు విభాగాల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు..తెచ్చిన ధాన్యన్ని కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం కాకుండా త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు..తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని వాహనాల్లో లోడ్ చేయాలని రైతులు ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని.తేమ శాతం, రేట్లు, చెల్లింపుల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలి అని స్పష్టం చేశారు..రైతు సంక్షేమమే దేశ భవిష్యత్తు అని అన్ని కొనుగోలు కేంద్రాల్లో తక్షణ స్పందనతో సేవలు అందించాలని సూచించారు..

# ఐ క్యూ మైండ్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్.



**మెట్టుపల్లి:- నవంబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-**
మెట్ పల్లి లోని ఐ క్యూ మైండ్స్ సంస్థలో వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి అని పేర్కొన్నారు..
విద్యార్థులు తమ ప్రతిభను మరింత మలచుకుని పెద్ద లక్ష్యాలను చేరుకోవాలని, కుటుంబం %-% సమాజం అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు..కష్టపడి పనిచేయడమే విజయానికి మూలమంత్రమని యువతకు సందేశం ఇచ్చారు. భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న %×ు-వీఱఅఎం% విద్యార్థులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు..